హెల్ప్‌లైన్ నంబర్లు	
దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్	18005728980
నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.130	200	220
సూర్యాపేట	రూ.105	170	200
నల్లగొండ	రూ.110	180	210

ఉష్ణోగ్రత గరిష్ఠం 35.5 । కనిష్ఠం 20.0



పిల్లలు బాగుండాలి!

మనంపడే కష్టం పిల్లలకు రావద్దు.. అని తల్లిదండ్రులు భావిస్తుంటారు. వారి భవిష్యత్తు కోసమే తపిస్తుంటారు. అందుకోసం ఖర్చుకు వెనకాడని కుటుంబాలు ఉమ్మడి జిల్లాలో పెరిగాయి. కుటుంబ ఖర్చులు, ఆస్తులను కూడబెట్టుకోవడం కంటే పిల్లల అవసరాలు, వారి చదువు కోసమే అధికంగా ఖర్చుచేస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రైతులు, ఉద్యోగులు, కార్మికుల కుటుంబాల తలసరి ఖర్చుపై 'ఆంధ్రజ్యోతి' నిర్వహించిన సర్వేలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

వర్గాలు	పిల్లలు, చదువు	వైద్యం	ఖర్చులు, ఆస్తులకు	పొదుపు (శాతంలో)
ప్రభుత్వ ఉద్యోగులు	30	13	39	18
కార్మికులు	47	7	34	12
రైతులు	48	15	28	9

- వారిపైనే రైతులు, కార్మికుల అధిక ఖర్చు
- ఆ తరువాతే కుటుంబ అవసరాలు, ఆస్తుల కల్పనకు ప్రాధాన్యం
- ఆరోగ్యశ్రీ, హెల్త్‌కార్డులపైనే వైద్యసేవలు
- నికర పొదుపు తక్కువే
- 'ఆంధ్రజ్యోతి' సర్వేలో పలు అంశాలు వెల్లడి

రైతులు, కార్మికుల కుటుంబాలు పిల్లల భవిష్యత్‌పైనే అధికంగా దృష్టి పెడుతున్నాయి. వారు చేసే ఖర్చులో 45 శాతానికి మించి పిల్లల చదువులు, వారి అవసరాల కోసమే వ్యయం చేస్తున్నారు. ఉద్యోగులు మాత్రం కుటుంబ ఖర్చులు, ఆస్తుల కల్పనకు 40శాతం మేర వ్యయం చేస్తున్నారు. కీలకమైన వైద్యంపై మూడు వర్గాల్లోనూ 15శాతానికి లోబడే ఖర్చు ఉంటోంది. ప్రభుత్వం అందించే ఆరోగ్యశ్రీ, హెల్త్‌కార్డులపైనే రైతులు, కార్మికులు ఆధారపడుతున్నారు. ఉద్యోగులు వైద్య అవసరాలను హెల్త్ కార్డులపై నెరవేర్చుకుంటుండటంతో ఖర్చు తగ్గింది. నికరంగా పొదుపు అంశంలో చాలా స్వల్పంగా 14శాతానికి లోబడే అన్నివర్గాలూ ఖర్చు చేస్తున్నాయి. అంటే ఆస్తుల కల్పనకు ముందుగానే అప్పు చేస్తుండడం, వాటిని తీర్చుతుండడంతో నికర పొదుపు తగ్గుతోంది.

కుటుంబ అవసరాలు, ఆస్తుల కల్పనకే ఉద్యోగుల మొగ్గు

ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు కుటుంబ అవసరాలు, ఆస్తుల కల్పనకే అధికంగా ఖర్చు చేస్తున్నాయి. కుటుంబ నిర్వహణ ఖర్చులు, ఆస్తుల కల్పనకు ఉద్యోగులు 39శాతం ఖర్చు చేస్తున్నాయి. పిల్లల చదువు, ఇతర అవసరాలకు 30 శాతం, వైద్యఖర్చులకు 13శాతం ఖర్చు చేస్తున్నాయి. పేర్కొన్నారు. మరో 18శాతం నికర పొదుపునకు (బ్యాంక్ డిపాజిట్లు, ఇన్సూరెన్సు తదితరాలు) ఖర్చు చేస్తున్నాయి.

పిల్లల అవసరాలకే కార్మికుల అధిక ఖర్చు


కార్మిక కుటుంబాలు వారి పిల్లల భవిష్యత్‌కే పెద్దపీట వేస్తున్నాయి. తామెంత కష్టపడ్డా పిల్లలకు ఉజ్వల భవిష్యత్ అందించడమే లక్ష్యంగా వారి కోసమే అధికంగా ఖర్చు చేస్తున్నాయి. వారి సంపాదనలో పిల్లల చదువులు, వారి ఇతర అవసరాలకే 47శాతం వ్యయం అవుతోంది. మరో 34 శాతం కుటుంబ అవసరాలు, ఆస్తుల కల్పనకు వినియోగిస్తున్నారు. నికర పొదుపునకు 12శాతం ఖర్చు చేస్తున్న కార్మికులు వైద్యానికి అతి తక్కువగా 7శాతం మాత్రమే వ్యయం చేస్తున్నారు.

రైతుల ఆశలూ పిల్లలపైనే

రైతు కుటుంబాలు సైతం వారి పిల్లల భవిష్యత్ తర్వాతే ఏదైనా అనే రీతిలో ఖర్చు పెడుతున్నాయి. స్థోమత లేకున్నా పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చదవిస్తున్నారు. వారి తరువాతితరం ఉన్నతస్థాయికి ఎదగడమే లక్ష్యంగా ఖర్చు పెడుతున్నాయి.ప్రధానంగా రైతుకుటుంబాలు వారి సంపాదనలో 48 శాతం పిల్లల చదువులు,వారి అవసరాలకోసమే ఖర్చుచేస్తున్నాయి. మరో 28శాతం కుటుంబ అవసరాలు, ఆస్తుల కల్పనకు ఖర్చు చేస్తుండగా, మరో 15శాతం వైద్యానికి ఖర్చు పెడుతున్నాయి. నికర పొదుపునకు కేవలం 9శాతానికే పరిమితమైంది. అందులో ప్రధానంగా ఇన్సూరెన్సులకే ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు.

సర్వే జరిగిందిలా..

'ఆంధ్రజ్యోతి' బృందం ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో సర్వే నిర్వహించింది. మొత్తం ఉమ్మడి జిల్లాలో 300 రైతుల కుటుంబాలు, 300 కార్మికుల కుటుంబాలు, 300 ఉద్యోగ కుటుంబాల నుంచి వివరాలు సేకరించింది. ఏటా వారి సంపాదనలో దేనికెంత ఖర్చు చేస్తారని, అడిగి నమోదు చేసింది. వాటిని అం శాల వారీ గా క్రోడీకరించింది.





నేడు 'ఆంధ్రజ్యోతి' కార్ అండ్ బైక్ రేస్ డ్రా

యూనిట్ స్థాయి విజేతల ఎంపిక

'ఆంధ్రజ్యోతి' దినపత్రిక 22వ వార్షికోత్సవ సందర్భంగా పాఠకుల కోసం చేపట్టిన కార్ అండ్ బైక్ రేస్‌లో భాగంగా యూనిట్ స్థాయి విజేతల ఎంపిక కార్యక్రమం సోమవారం నల్లగొండ 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో జరగనుంది. నల్లగొండలోని నార్కట్‌పల్లి-అద్దంకి బైపాస్ రోడ్డులో ఉన్న 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో ఉదయం ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉమ్మడి జిల్లా నుంచి పాఠకులు పంపిన కూపన్ల నుంచి విజేతలను డ్రా ద్వారా ఎంపికచేసి పేర్లు ప్రకటిస్తామని బ్రాంచ్ మేనేజర్ డి.చంద్రశేఖర్‌రావు తెలిపారు. యూనిట్ స్థాయి మొదటి బహుమతిగా బైక్, రెండో బహుమతిగా 185లీటర్ల ఫ్రిజ్, మూడో బహుమతిగా 32 అంగుళాల టీవీని అందజేస్తామన్నారు. వీటితో పాటు మరో 100మందికి కన్సోలేషన్ బహుమతులు రూ.2వేల విలువైన గృహోపకరణాలు అందజేస్తామన్నారు. ఆసక్తి కలిగిన 'ఆంధ్రజ్యోతి' పాఠకులంతా ఈ కార్యక్రమానికి ఆహ్వానితులేనని బ్రాంచ్ మేనేజర్ తెలిపారు.

-(ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

మళ్లీ బర్డ్‌ఫ్లూ భయం

చౌటుప్పల్ మండలంలో కేసుల నమోదుతో అలజడి

•7లో..



సన్న బియ్యం పంపిణీ విప్లవాత్మక మార్పు

- హుజూర్‌నగర్‌లో ఈ నెల 30న సీఎం సభ
- లబ్ధిదారులకు ఉగాది నుంచి సన్నయ్యం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్, కోదాడ, పాలకవీడు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ దేశంలోనే విప్లవాత్మక మార్పు అని పౌరసరఫరాల, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో ఈ నెల 30న ఉగాది సందర్భంగా సాయంత్రం 5గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ నిర్వహించనున్నట్టు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని జాన్‌పహాడ్ దర్గాలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ రఘు వీర్‌రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి ఆదివారం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో ఫణిగిరి గుట్టుకు వెళ్లే దారిలో సీఎం సభా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, ఎస్పీ నర్సింహ, ఇరిగేషన్ సీఈ రమేష్‌బాబు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉగాది సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం అందించనున్నట్టు తెలిపారు. దొడ్డు బియ్యం పేదలు తినలేకపోతున్నారని, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రివర్గ సహచరులం కలిసి సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఈ పథకాన్ని ఉగాది నాడు హుజూర్‌నగర్‌లో ప్రారంభించనున్నట్టు తెలిపారు. సీఎం సభను విజయవంతం చేయాలన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం కూడా సన్న బియ్యం అందించడం లేదన్నారు. ప్రతీ ఒక్క లబ్ధిదారుడికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో తన్నీరు మల్లికార్జున్ రావు, యరగాని నాగన్న, దొంతగాని శ్రీనివాస్, గల్లా వెంకటేశ్వర్లు, సంపత్‌రెడ్డి, ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, చక్కెర వీరారెడ్డి, కుందూరు శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ గూడెపు శ్రీనివాసు పాల్గొన్నారు.

జాన్‌పహాడ్ దర్గాను దర్శించుకున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

పాలకవీడు మండలంలోని జాన్‌పహాడ్ దర్గాను నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. దట్టీ కట్టుకొని గంధం ఎత్తుకొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సర్వమత సమ్మేళనంగా, కులమతాలకు అతీతంగా మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే జాన్‌పహాడ్ సైదులు దర్గాను దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. జాన్‌పహాడ్ దర్గా అభివృద్ధికి సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నలమాద పద్మావతి, బీఎల్ఆర్, వేముల వీరేశం, జయవీర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, మందుల సామేలు, బాలునాయక్, ఎమ్మెల్సీలు శంకర్‌నాయక్, నెల్లికంటి సత్యం..

మిగతా 6వ పేజీలో...

సెక్యులరిజాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు

రాష్ట్రంలో సెక్యులరిజాన్ని దెబ్బతీస్తే సహించేది లేదని నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి హుజూర్‌నగర్‌లోని ఉస్మానియా మసీద్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో, కోదాడ పట్టణంలో జబ్బార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. లౌకికత్వానికి కాంగ్రెస్ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాహుల్‌గాంధీ నుంచి తనవరకు మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా కొన్ని పార్టీలు మతం పేరుతో రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు. మత రాజకీయాలకు కాంగ్రెస్ దూరంగా ఉంటుందన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని కాంగ్రెస్ పార్టీ కాపాడుతోందన్నారు. కొందరు మతంపేరుతో ఓట్లు దండుకుని ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. సమాజంలోని అన్ని వర్గాలు అన్నదమ్ముల్లా కలిసి ఉండాలన్నారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇఫ్తార్ విందును నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందరరావు, తన్నీరు మల్లికార్జున్‌రావు, ఎండీ.అజీజ్‌పాషా, దొంతగాని శ్రీనివాస్, మజీద్, నిజాముద్దీన్, సంపత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సైదా మేస్త్రీ, బిక్షన్, మన్సూర్‌అలీ, యోహాన్, మోయిన్, షఫీ, రఫీ, మౌలానా, జానీపాషా, బాజీ, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, బషీర్, ఆర్డీవో సూర్యానారాయణ, తహసీల్దార్ వాజీద్, నాగార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

రంజాన్ వేళలు

ఇఫ్తార్: 6:33 (సోమవారం సాయంత్రం) సహర్: 4:54 (మంగళవారం ఉదయం)

'డిండి' డివిజన్ ఈఈగా ఎలమంద

- అనారోగ్యంతో సెలవుపై వెళ్లిన ఈఈ
- గత ఈఈపై అవినీతి ఆరోపణలు రావడంతో విచారణకు కలెక్టర్ ఆదేశం

డిండి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): డిండి ఎత్తిపోతల డివిజన్ 8 ఈఈగా ఎలమందకు డివిజన్ 8 అదనపు బాధ్యతలు అప్పగించారు. డిండి ఎత్తిపోతల డివిజన్ 8 ఈఈ శ్రీధర్‌రావుపై ఎంఆర్‌కేఆర్ కన్‌స్ట్రక్షన్ ప్రతినిధి ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈఈపై విచారణకు ఆదేశించారు. దీంతో ఈఈ శ్రీధర్‌రావు అనారోగ్యంతో సెలవుపై వెళ్లారు. ఆయన స్థానంలో డిండి ఎత్తిపోతల డివిజన్ 10 (మాల్) ఈఈగా పని చేస్తున్న ఎలమందకు డివిజన్8 అదనపు బాధ్యతలు అప్పగించారు. డిండి ఎత్తిపోతలలో భాగంగా నిర్మిస్తున్న ప్రధాన కాల్వలకు కావాల్సిన ఇసుక కాంట్రాక్ట్ ఇప్పిస్తానని ఎంఆర్‌కేఆర్ కన్‌స్ట్రక్షన్ వద్ద శ్రీధర్‌రావు రూ.2లక్షలు తీసుకున్నట్లు కంపెనీ ప్రతినిధి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కలెక్టర్ ఈఈపై విచారణ జరపాలని ఆదేశించారు.

కాల్వలపై చేపట్టాల్సిన బ్రిడ్జిలు, కల్వర్టులు, స్ట్రక్చర్ల కోసం లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుక తీసుకునేందుకు 2024 డిసెంబరులో ఎంఆర్‌కేఆర్ కన్‌స్ట్రక్షన్స్ జిల్లా కలెక్టర్ అనుమతులు కోరింది. డిండి రిజర్వాయర్‌లో నీటితో నిండి ఉండడం వల్ల ఇసుక తోడేందుకు అనుకూలించలేదు. దీంతో మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ, జియాలజీ విభాగం అధికారులు సంయుక్తంగా పరిశీలించి ముదిగొండ వాగు నుంచి ఇసుక తీసుకునేందుకు ప్రతిపాదనలు పంపించారు. కలెక్టర్ 2024 డిసెంబరు 22న ఇసుక తీసుకునేందుకు అనుమతించాలని మైనింగ్ అధికారులను ఆదేశించింది. ఇసుక తోడే కంపెనీ టిప్పర్ల నెంబర్లను నీటి పారుదలశాఖ ఈఈకి ఎంఆర్‌కేఆర్ కంపెనీ అందజేసింది. దీనిని ఈఈ ఆమోదించాల్సి ఉంది. కానీ ఈఈ పలుమార్లు తిప్పుతూ అనుమతులు ఇవ్వలేదని కంపెనీ ప్రతినిధులు ఆరోపించారు. దీనిపై ఈఈ శ్రీధర్‌రావును వివరణ కోరగా తనపై వచ్చిన ఆరోపణలు వాస్తవం లేదని తెలిపారు.

కదిలిస్తే కన్నీటి వరద

- ఎండుతున్న వరి చేలు
- భారీగా నష్టపోతున్న రైతులు



నాగార్జునసాగర్ జలాశయంలో నీటి మట్టం పడిపోవడంతో వారం రోజులుగా వరద కాల్వకు సాగు నీటి సరఫరా నిలిచింది. మరో 15 రోజుల్లో పంట చేతి కొచ్చే సమయంలో నీటి విడుదల లేకపోవడంతో పంటలు ఎండి పోతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. •7లో..

మిర్యాలగూడ(వ్యవసాయం)

విజ్ఞాన కేంద్రం పనులు త్వరగా పూర్తి చేయాలి

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

మిర్యాలగూడ, మార్చి 23(ఆంధ్రజ్యోతి): రెడ్డి సంక్షేమ సంఘం విజ్ఞాన కేంద్రం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ రెడ్డి సంక్షేమ సంఘం భవన్ నిర్మాణ పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి రైతులు, మహిళలకు ఆధునిక వ్యవసాయంపై శిక్షణ తరగతులు నిర్వహించాలని సూచించారు. యువతీ యువకులకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను నిర్వహించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. భవన నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కంచర్ల అనంతరెడ్డి, అధ్యక్షుడు అనుముల మధుసూదన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ జలంధర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీరాంరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలం

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ

చింతపల్లి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): రైతుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్రప్రభుత్వం విఫలమైందని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన రైతు సంఘం మహాసభకు హాజరై మాట్లాడారు. భూమి, భుక్తి కోసం రైతు సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు చేసిన ఘనత రైతు సంఘానికే దక్కిందన్నారు. రైతు సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పల్లా నర్సింహారెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, బట్టు వెంకటేశ్వర్లు, ఎండి.మోహినుద్దీన్, రామచంద్రయ్య, సుదర్శన్‌రెడ్డి, పాల్గొన్నారు.

● చౌటుప్పల్ చుట్టూ ప్రబలిన వ్యాధి
● చికెన్‌ప్రియుల్లో నెలకొన్న ఆందోళన

బర్డ్‌ఫ్లూ భయం



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణం చుట్టూ బర్డ్‌ఫ్లూ వ్యాధి ప్రబలడంతో చికెన్ ప్రియుల్లో ఆందోళన నెలకొంది. ఈ పట్టణానికి మూడు వైపుల 10కిలోమీటర్ల దూరంలో ఉన్న కోళ్లఫాంలలో బర్డ్‌ఫ్లూ వ్యాధి ప్రబలి వేలసంఖ్యలో కోళ్లు మృతి చెందాయి. పెంచిన ధరకు మటన్ కొనలేక... వ్యాధి ప్రభావంతో చికెన్ తినలేక పేద, మధ్య తరగతి ప్రజలు సతమతమవుతున్నారు.

(ఆంధ్రజ్యోతి-చౌటుప్పల్ టౌన్)

బర్డ్‌ఫ్లూ వ్యాధి కేసు రాష్ట్రంలోనే మొదటగా చౌటుప్పల్ మండలంలో నమోదు జరగడంతో చికెన్‌ప్రియుల్లో కొంత భయాందోళనలు అలముకున్నాయి. వారంలోని ఆరు రోజుల్లో ఎంత విక్రయాలు జరుగుతాయో... అంతకంటే ఎక్కువనే ఒక ఆదివారం రోజున జరుగుతుంటాయి. అలాంటి ఆదివారం విక్రయాలు ఒక్కసారిగా పడిపోవడంతో దుకాణదారుల్లో అయోమయ పరిస్థితి ఏర్పడింది. పట్టణంలో ఆదివారం జరిగే సంతకు వేల సంఖ్యలో గ్రామాల్లోని వలస కార్మికులు (ఇతర రాష్ట్రాలకు చెందిన వారు) వచ్చి అవసరమైన సరుకులను కొనుగోలు చేస్తుంటారు. బర్డ్‌ఫ్లూ వ్యాధి ప్రభావంతో వలస కార్మికులతోపాటు స్థానికులు కూడ చికెన్ సెంటర్లవైపు కన్నెత్తిచూడడంలేదు. బర్డ్‌ఫ్లూ సోకిన పౌల్ట్రీ ఫాంలలోకి పీపీఈ కిట్లు ధరించి మరీ వైద్య సిబ్బంది శానిటేషన్ చేయడం, కోళ్ల కళేబరాలను దహనం చేయడం వంటివి చేస్తుండడంతో ప్రజలు కరోనా వైరస్‌ను గుర్తుకు తెచ్చుకొని భయపడిపోతున్నారు.

10 కి.మీటర్ల వరకు బర్డ్‌ఫ్లూ ప్రభావం

బర్డ్‌ఫ్లూ ప్రభావం 10 కిలోమీటర్ల దూరం వరకు ఉంటుందని, తగిన జాగ్రత్తలను తీసుకోపోతే ప్రమాదకరంగా మారే అవకాశాలుంటాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చౌటుప్పల్ పట్టణానికి తూర్పు వైపున 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిట్యాల మండలం గుండ్రాంపల్లిలో బర్డ్‌ఫ్లూ వ్యాధి ప్రబలి సుమారు రెండు లక్షల వరకు కోళ్ల మృత్యువాతపడినట్టు తెలుస్తోంది. పట్టణానికి పశ్చిమ దిశలో 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న భూదాన్‌పోచంపల్లి మండలం దోతిగూడెం గ్రామంలో బర్డ్‌ఫ్లూ వ్యాధి సోకి ఐదునుంచి వెయ్యి వరకు కోళ్ల చనిపోయాయి. ఈ రెండు గ్రామాల్లోని పౌల్ట్రీ ఫాంలలో 10 రోజుల వ్యవధిలోనే అధికసంఖ్యలో కోళ్ల మృతిచెందడంతో చికెన్ ప్రియుల్లో తీవ్ర భయాందోళనలు అలముకున్నాయి. అంతకుముందు అంటే గత నెల 10 నుంచి 15వ తేదీ మధ్య 10 కిలోమీటర్ల దూరంలోనే పట్టణానికి ఉత్తర దిశలో మండలంలోని నేలపట్ల, ఎస్.లింగోటం గ్రామాల్లోని మూడు పౌల్ట్రీఫాంలలో ఆరువేల కోళ్ల చనిపోయాయి. మరో 10వేల నుంచి 13వేల కోళ్లను భూమిలో పాతిపెట్టారు. అదేవిధంగా బర్డ్‌ఫ్లూ ప్రబలిన ప్రాంతాల్లోని లేయర్ కోళ్ల గుడ్లను సైతం వేల సంఖ్యలో పూడ్చివేశారు. కాగా, నేలపట్లలోని కోళ్ల మృతితోనే బర్డ్‌ఫ్లూ వ్యాధి నిర్ధారణ జరిగి రాష్ట్రంలోనే తొలి కేసు నమోదైంది.

ఆదివారం గిరాకీపై తీవ్ర ప్రభావం

బర్డ్‌ఫ్లూ వ్యాధితో కోళ్ల మృతి చెందిన ఘటనలతో ఆదివారం పట్టణంలోని చికెన్ గిరాకీపై తీవ్ర ప్రభావంపడింది. బర్డ్‌ఫ్లూ వ్యాధితో ఐదారు రోజులుగా కోళ్ల మృత్యువాత పడుతుండడంతో చికెన్ ప్రియులు కలవరపాటుకు గురవుతున్నారు. దీని ప్రభావం చికెన్ విక్రయాలపై పడడంతో దుకాణాల నిర్వాహకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పట్టణంలో ప్రధాన హచరీస్‌కు చెందిన రెండు దుకాణాలతోపాటు చిన్నా, చితక మరో 20నుంచి 25 దుకాణాలుంటాయి. చేపల విక్రయాలు రెండు, మూడు ప్రాంతాల్లో జరుగుతుండగా, మటన్ షాపులు 15 వరకు ఉంటాయి.

మటన్ దుకాణాల వద్ద పెరిగిన విక్రయాలు

మటన్, ఫిష్ దుకాణాల వద్ద విక్రయాలు పెరిగాయి. బర్డ్‌ఫ్లూ వ్యాధి ప్రభావంతో చికెన్ విక్రయాలు ఒక్కసారిగా తగ్గిపోయాయి. మటన్, చేపల దుకాణాల వద్ద కొనుగోలుదారులు బారులు తీరి కొనుగోళ్లు చేశారు.

ఉడికించి తింటే ప్రమాదం లేదు

చికెన్ ను మంచిగా ఒడికించి తింటే ఎలాంటి ప్రమాదం ఉండబోదని ప్రముఖ హచరీస్ చికెన్ సెంటర్ నిర్వాకుడు చింతపల్లి అమరేందర్ రెడ్డి తెలిపారు. బర్డ్ ఫ్లూ వ్యాధి పక్షులకు మాత్రమే సోకుతుందని, మనుషులపై ఈ వ్యాధి ప్రభావం ఎంత మాత్రం ఉండదని ఆయన అన్నారు. పౌల్ట్రీ పై లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని, ప్రభుత్వం చొరవ తీసుకొని చికెన్ మేళాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

బర్డ్‌ఫ్లూ వ్యాధి మనుషులకు సోకే అవకాశాలు



బర్డ్‌ఫ్లూ వ్యాధి మనుషులకు కూడ సోకే అవకాశాలున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఈ వ్యాధి ప్రభావం పూర్తిగా తగ్గేంత వరకూ చికెన్‌కు దూరంగా ఉండడం మంచిది. బర్డ్‌ఫ్లూ వ్యాధితో ఏపీలో ముగ్గురు మృతి చెందినట్లు అక్కడి వైద్యులు వెల్లడించారు.

ఎం.రాఘవ, పారా లీగల్ వలంటీర్, చౌటుప్పల్

లాడ్జీలో గుర్తు తెలియని వ్యక్తి..

నల్లగొండ క్రైం, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లాకేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న ఓ లాడ్జీలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు నల్లగొండ టూటౌన్ ఎస్‌ఐ ఎర్ర సైదులు తెలిపారు. లాడ్జీలోని రికార్డుల్లో కె.నవీన్ ఫైర్ వర్క్స్ చేస్తున్నట్లు సొంతూరు విజయవాడ అని రాసి ఉందని, మృతుని వయస్సు సుమారు 35 సంవత్సరాలు ఉంటాయన్నారు. అనారోగ్యం, గుండెపోటుతో మృతి చెందినట్లు అనుమానం ఉందని, మృతదేహాన్ని గుర్తించిన వారు నల్లగొండ టూటౌన్ ఎస్‌ఐ నెంబర్ 8712670176ను సంప్రదించాలని సూచించారు. ఇతను గత మూడు రోజులుగా లాడ్జీలోనే ఉంటున్నాడని, రూంలో మద్యం బాటిళ్లు కూడా ఉన్నట్లు తెలిసింది.

10 మందిలో పరువు తీశాడని..

● వాట్సాప్ మెసేజ్‌లు పోస్టు చేసి మనస్తాపంతో బలవన్మరణం



నవీన్‌రెడ్డి(ఫైల్)

భువనగిరి రూరల్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): ఏ తప్పు చేయని తనను, పెద్ద మనుషుల ఎదుట తన బాబాయ్ పరువు తీశాడని మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి తన వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరేసుకుని బలవన్మరణం చెందాడు. యాదాద్రి భువనగిరి జిల్లా మండలంలోని తుక్కాపురంలో ఆదివారం ఈ ఘటన జరిగింది. పోలీసులు, స్థానికుల వివరాలు ప్రకారం.. మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన ఎలకొండ నవీన్ రెడ్డి (45) తన బావి వద్ద గల పైపులను ధ్వంసం చేశాడని పేర్కొంటూ నవీన్‌రెడ్డి సొంత బాబాయ్ ఎలకొండ నరేందర్‌రెడ్డి శనివారం గ్రామంలోని పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టాడు. తాను ధ్వంసం చేయలేదని చెప్పినా, వినిపించుకోకుండా అందరి సమక్షంలో దూషించాడని, తాను ఏ తప్పు చేయకముందే 10 మందిలో తన పరువు తీశాడని, ఊరిలో తనను బతుకనివ్వకుండా చేశాడని, తాను చనిపోతున్నానని, మమ్మి, డాడిని, పిల్లలను జాగ్రత్తగా చూసుకో అని వాయిస్ మెస్సేజ్‌లు పెట్టాడు. అనంతరం ఆదివారం ఉదయం చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నవీన్‌రెడ్డి తండ్రి సంజీవరెడ్డి గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. సంజీవరెడ్డి ఫిర్యాదు మేరకు నరేందర్ రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో వి.సంతోషకుమార్ తెలిపారు. నవీన్‌రెడ్డికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

నెమలి మాంసం విక్రేతపై కేసు



నెమలి, దుప్పి మాంసాన్ని స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

వేములపల్లి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో నెమలి మాంసం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ డి.వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శెట్టిపాలెం గ్రామానికి చెందిన నిమ్మల రమేష్ వ్యవసాయ కూలీ, కుల వృత్తిలో భాగమైన షికారు(వేట) చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడన్నారు. ఆదివారం రెండు నెమళ్లు, ఒక దుప్పి మాంసాన్ని తెచ్చి విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో తన సిబ్బందితో కలిసి దాడి చేసి అతనినుంచి రెండు నెమళ్లు, దుప్పి మాంసాన్ని స్వాధీన పరుచుకున్నామన్నారు. అనంతరం ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించగా వారు అక్కడికి చేరుకోగా మాంసానికి పంచనామా నిర్వహించి, హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపించనున్నట్లు తెలిపారు. కాగా సదరు నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడన్నారు. ఈ మేరకు నిందితుడిపై వన్య ప్రాణాల సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. నిందితుడిని అదుపులోకి తీసుకోని విచారణ చేస్తే కాని పూర్తి వివరాలు తెలియరావని ఆయన తెలిపారు.

10వ తరగతి ప్రశ్నపత్రం లీకేజీలో.. ఆరుగురి రిమాండ్

నకిరేకల్, మార్చి 23, (ఆంధ్రజ్యోతి): నకిరేకల్‌లో పదో తరగతి తెలుగు పేపర్-1 ప్రశ్నపత్రం లీకేజీలో సెల్‌ఫోన్‌లో ఫొటోతీసి వాట్సప్‌లో వైరల్ చేసిన ఆరుగురు వ్యక్తులను రిమాండ్ చేసినట్లు సీఐ రాజశేఖర్ తెలిపారు. ఫొటో తీసి వైరల్ చేసిన విషయంలో చిట్ల ఆకాష్, బండి శ్రీనివాస్, చిట్ల శివ, గుడుగుంట్ల శంకర్, బ్రహ్మదేవర రవిశంకర్, ఓ బాలుడిని రిమాండ్‌కు పంపినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే వేగవంతంగా దర్యాప్తు చేస్తున్నామని, ఇంకా మరి కొందరిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు.

వీధి కుక్కల దాడిలో పలువురికి గాయాలు



గాయపడిన మౌలానా

భువనగిరి రూరల్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): భువనగిరి మండల తాజ్‌పూర్‌లో ఆదివారం ఉదయం వీధి కుక్కల దాడిలో గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామానికి చెందిన మౌలానాతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు వీధి వెంట నడుచుకుంటూ వెళ్తుండగా కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు భువనగిరిలోని ప్రభుత్వ జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో కుక్కల బెడదను అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు దర్మరణం చెందారు. మద్దిరాల మండలంలో ఒకరు, తిరుమలగిరి మండలంలో మరొకరు మృత్యువాతపడ్డారు. దేవరకొండ మండలం కాచారంలో పిడుగుపడి రెండు ఆవులు మృతి చెందాయి.









ఘటనాస్థలిలో యాకుబ్, శ్రీకాంత్ మృతదేహాలు, ప్రమాదంలో గాయపడిన సొప్పరి లింగయ్య, కాచారంలో పిడుగుపడి మృత్యువాతపడిన ఆవులు

మద్దిరాల, మార్చి 23(ఆంధ్రజ్యోతి): బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన పడడంతో ఒకరు మృతి చెందారు. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా మద్దిరాల మండల పరిధిలోని కుంటపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు, ఏఎస్‌ఐ మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా నూజివీడు తాలుకా ఆగిరిపల్లి గ్రామానికి చెందిన చలంచర్ల యాకుబ్(23) నాలుగు నెలల క్రితం మహబూబాద్ జిల్లా దంతాలపల్ల మండలం రామాంజపురం గ్రామంలో అక్కిరెడ్డి లింగమ్మ మామిడి తోటలో పని చేస్తున్నాడు. ఆదివారం మామిడి తోటలో పనిచేసేందుకు కూలీలను మాట్లాడేందుకు బైక్‌పై కుంటపల్లి గ్రామానికి వచ్చాడు. అనంతరం తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో గ్రామ శివారులో మూలమలుపు వద్ద బైక్ అదుపు తప్పి, కిందపడడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. 108 వాహనంలో యాకుబ్ మృతదేహాన్ని తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యాకుబ్‌కు సంవత్సరం క్రితం వివాహం జరిగింది. జీవనోపాధి కోసం మామిడి తోటలను లీజుకు తీసుకొని కూలీ పనులు చేస్తున్నారు. యాకుబ్ మామ రాములు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

చెరువులో మునిగి యువకుడు..

తిరుమలగిరి, మార్చి23(ఆంధ్రజ్యోతి): పశువులను చెరువులోనుంచి బయటకు పంపడానికి వెళ్లి ఈతరాక చెరువులో మునిగి ఓ యువకుడు మృతిచెందిన సంఘటన ఆదివారం సాయంత్రం తిరుమలగిరి మునిసిపాలిటి కేంద్రంలో చోటుచేసుకుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మునిసిపల్ పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన శీల ఆగయ్య చిన్న కుమారుడు శ్రీకాంత్(28), రోజులాగే పశువులను మేపుతూ ఇంటికి తోలుకెళ్తుండగా అనంతారం-తిరుమలగిరి గ్రామాల మధ్య ఉన్న పెద్దచెరువులోకి పశువులు వెళ్లాయి. వాటిని బయటకు వెళ్లగొట్టడానికి చెరువులోకి దిగడం, ఈతరాని కారణంగా చెరువులోనే మృతిచెందాడు. రోజు సమయానికి వచ్చే కుమారుడు, పశువులు ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల పరిసరాలను వెతికినా లాభం లేదు. చెరువు వద్ద చెప్పులు ఉండడంతో, చుట్టుపక్కల వాళ్ల సాయంతో చెరువులోకి దిగి వెతకడంతో మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. కాగా శ్రీకాంత్‌కు గతేడాది ఆగస్టు లో వివాహమైనట్లు బంధువులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మోటకొండూరు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చాడ గ్రామంలో ఆదివారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చాడ గ్రామానికి చెందిన సొప్పరి లింగయ్య(50) రాయగిరి రోడ్డు వైపు నుంచి చాడకు వెళ్తుండగా దుర్గా వైన్స్ ఎదుట, దే దారిలో వెనుక నుంచి వస్తున్న కారు ముందున్న లింగయ్య వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో లింగయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గమనించిన స్థానికులు గాయాలైన లింగయ్యను 108లో భువనగిరిలోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా చాడ గ్రామంలో లింగయ్యను ఢీకొట్టిన కారు అధిక స్పీడుతో మోత్కూరు వైపు వెళుతూ ముత్తిరెడ్డిగూడెంలోని గ్రామ శివారులో అదుపు తప్పి పల్టి కొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తికి గాయాలయ్యాయి.

పిడుగుపాటుకు రెండు పాడి ఆవులు మృతి

దేవరకొండ, మార్చి 23(ఆంధ్రజ్యోతి): దేవరకొండ మండలం కాచారం గ్రామంలో శనివారం రాత్రి కురిసిన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి పిడుగుపడి అబ్బనోని నాగయ్య రెండు పాడి ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి. నాగయ్య శనివారం సాయంత్రం ఆవులను గ్రామ శివారులోని తన పొలం వద్ద చెట్టుకు కట్టేసి ఇంటికి వెళ్లాడు. రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి చెట్టుపై పిడుగుపడింది. దీంతో చెట్టుకు కట్టేసి ఉన్న రెండు పాడి ఆవులు మృతి చెందాయి. ఆదివారం ఉదయం బావి వద్దకు వెళ్లిన నాగయ్య చూడగా పిడుగుపాటుకు గురై ఆవులు మృతి చెంది ఉన్నాయి. పాడి ఆవులు మృతి చెందడంతో నాగయ్య బోరున విలపించాడు. విషయాన్ని పంచాయతీ కార్యదర్శి శ్రీతేజకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని మాజీ సర్పంచ్ నోముల లక్ష్మీ యాదగిరి సందర్శించారు. పాడి ఆవుల విలువ రూ.లక్ష వరకు ఉంటుందని పరిహారం అందజేసి ఆదుకోవాలని బాధితుడుతోపాటు మాజీ సర్పంచ్ లక్ష్మీ యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు.

విద్యుత్ తీగలు తగిలి గడ్డి దగ్ధం

మోత్కూరు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని ముశిపట్ల గ్రామంలో ట్రాక్టర్‌పై తీసుకెళ్లుతున్న గడ్డికి విద్యుత్ తీగలు తగిలి దగ్ధమైంది. గ్రామస్థుల వివరాల ప్రకారం... ఆత్మకూరు(ఎం) మండలానికి చెందిన సిద్దారెడ్డి ఆదివారం ముశిపట్ల గ్రామంలోని బిల్లపాటి ఆనందం వద్ద గడ్డి విక్రయించి, ట్రాక్టర్‌పై తీసుకెళ్తున్నారు. ముశిపట్ల నుంచి వెళుతుండగా గడ్డికి విద్యుత్ తీగలు తగిలి ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. గ్రామస్తులు అప్రమత్తమై గడ్డికి కట్టిన తాళ్లు తెంచి గడ్డి కిందకు తోయడంతో గడ్డి కాలిపోగా, ట్రాక్టర్‌కు ఎలాంటి నష్టం కలుగకుండా కాపాడగలిగారు. అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా వెంటనే అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలార్పారు. గ్రామం పక్కనే ఉన్న విద్యుత్ లైన్ తీగలు కిందుగా వేలాడుతూ అస్తవ్యస్తంగా ఉండి తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. విద్యుత్ స్థంబాలు కూడా శిథిలమయ్యాయన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా విద్యుత్ స్థంబాలు నాటి తీగలు లాగకుండా వదిలేశారని వాపోతున్నారు. వెంటనే విద్యుత్ తీగలు బిగించి ప్రమాదాలు జరుగకుండా నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

జూదరుల అరెస్టు

అనంతగిరి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని గోండ్రియాల గ్రామశివారులో ఆంధ్ర-తెలంగాణ సరిహద్దులో 11మంది పేకాట ఆడుతుండగా ముగ్గురిని పట్టుకొని అరెస్టు చేయగా, మరో ఎనిమిది మంది పరారీలో ఉన్నారని అనంతగిరి ఎస్‌ఐ నవీన్‌కుమార్ అన్నారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. గొండ్రియాల గ్రామశివారులో కొంతమంది డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు అక్కడికి వెళ్లగా హుజూర్‌నగర్, కోదాడ, లక్కారం, గోండ్రియాల గ్రామానికి చెందిన 12మంది పేకాట ఆడుతున్నారని సమాచారం వచ్చింది. ఎనిమిది మంది పరారీ కాగా, ముగ్గురిని పట్టుకున్నట్లు తెలిపారు. వారినుంచి రూ.17,910 నగదు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.


రెండు ఇళ్లలో చోరీ

అనంతగిరి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖానాపురం గ్రామంలో శనివారం రాత్రి రెండు ఇళ్లలో చోరీ జరిగింది. గ్రామంలో కూలీ పని చేసుకొని జీవించే కొంగర లక్ష్మీ, కొంగర గంగ, తొర్రికొండ కృష్ణకుమారిలు ఉదయం కూలీ పనులకు వెళ్లారు. తిరిగి ఇంటికి వచ్చే సరికి ఇరువురు ఇంట్లో బీరువా ధ్వంసం చేసి, రెండు బంగారు జతల దిద్దులు, ఉంగరం, రూ.20వేల నగదు అపహరించుకుపోయినట్లు ఆరోపించారు. ఈ ఘటనపై వారు అనంతగిరి పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విషయం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ ముగ్గురు..

● వేర్వేరు చోట్ల గాయపడి మృత్యువాత

అడ్డగూడూరు, మార్చి 23(ఆంధ్రజ్యోతి): ఈ నెల 20న రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. ఆదివారం ఎస్.ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం... యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన బెల్లం సోమయ్య(60) ఈ నెల 20న వ్యవసాయ బావి వద్ద పేం,ఇ సాయంత్రం సైకిల్ పై ఇంటికి వస్తుండగా కోటమర్తి గ్రామానికి చెందిన సతీష్ బైక్‌పై తిరుమలగిరి నుంచి వస్తూ చిర్రగూడూరు గ్రామ శివారులో సోమయ్య సైకిల్‌ను వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సోమయ్య కుడి కాలుకు, ఎడుమ చేతికి, తలకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అతడిని సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించగా, అక్కడ పరిస్థితి విషమించగా మెరుగైన చికిత్స నిమిత్తం హైదరారాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. సోమయ్య కుమారుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసునట్లు ఎస్‌ఐ నాగరాజు తెలిపారు.



భావన(ఫైల్)

భువనగిరి రూరల్: మోటారు బైక్ ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉల్లోజు భావన (16) ఆదివారం తెల్లవారు జామున మృతి చెందింది. భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో వి సంతోషకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి శివారులోని రాయిగిరిలో ఈ నెల 16న తల్లి ఉల్లోజు కల్పన, పెద్ద కుమార్తె ఉల్లోజు భావన రాయిగిరి వద్ద జాతీయ రహదారి దాటుతుండగా అతివేగం, అజాగ్రత్తగా వస్తున్న బైక్ వీరిని ఢీకొట్టడంతో తల్లి కల్పన అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్రంగా గాయపడిన భావనను స్థానికులు సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆరు రోజులపాటు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ ఆదివారం తెల్లవారు జామున మృతి చెందింది. తండ్రి ఉల్లోజు వెంకటాచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మద్దిరాల: ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. ఆదివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మద్దిరాల మండల పరిధిలోని చిననెమిల గ్రామానికి చెందిన యాట సైదులు (50) వ్యవసాయ భూమి వద్ద మామిడి చెట్టుకు విద్యుత్ తీగలు తాకగా, వాటిని తగిలి విద్యుదాఘాతానికి గురై కింద పడిపోయాడు. చుట్టుపక్కల వారు గమనించి 108వాహనంలో సూర్యాపేటకు తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. సైదులుకు భార్యతోపాటు ముగ్గురు కుమారులున్నారు. సైదులు కుమారుడు సందీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు.

సన్నబియ్యం పంపిణీ విప్లవాత్మక మార్పు

(5వ పేజీ తరువాయి)

పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా డ్రీమ్ ప్రాజెక్టు : కోమటిరెడ్డి

ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఎస్‌ఎల్‌బీసీ డ్రీమ్ ప్రాజెక్ట్ అని, దాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. అనంతరం డెక్కన్ సిమెంట్ కర్మాగారంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో రూ.2వేలకోట్లతో రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. గత బీఆర్‌ఎస్ పాలనలో జిల్లా మంత్రిగా ఉన్న జగదీష్ రెడ్డికి ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ తల, తోక ఎటుందో తెలియదని విమర్శించారు. దక్షిణ తెలంగాణలో 36 నియోజకవర్గాల్లో 33 నియోజకవర్గాలు గెలిచామని, కేటీఆర్ ఏ ముఖం పెట్టుకొని సూర్యాపేటకు వచ్చాడని విమర్శించారు. చావుతప్పి కన్ను లొట్టపడ్డట్లు జగదీష్‌రెడ్డి సూర్యాపేటలో 2వేల మెజారిటీతో గెలిచాడన్నారు. త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులే వందశాతం విజయం సాధిస్తారన్నారు.



అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కదిలిస్తే..కన్నీటి వరద



మాడ్గులపల్లి మండలం మర్రిగూడెంలో ఎండుతున్న పొలం



ఎండిపోయిన వరద కాల్వ

- ఎండుతున్న వరి పంటలు
- కృష్ణమ్మలో అడుగంటిన జలాలు
- వారం రోజులుగా వరద కాల్వకు నిలిచిపోయిన నీటి సరఫరా
- సుమారు 5వేల ఎకరాల్లో పంట ప్రశ్నార్థకం

సాగర్ ప్రాజెక్టు నీటిమట్టం పడిపోతుడడంతో వారం రోజులుగా వరద కాల్వకు సాగు నీటి సరఫరా నిలిపివేశారు. దీంతో 15 రోజుల్లో పంట చేతికొచ్చే సమయంలో పంటలు నిలువునా ఎండిపోతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

- (ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ(వ్యవసాయం)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు వరద కాల్వకు సాగర్ జలాశయంలో నీటి మట్టం 575 అడుగుల ఉంటే నేరుగా గేట్లు ఎత్తడం ద్వారా వరద కాల్వకు సుమారు 520 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తారు. 576అడుగులకు లోపు నీటి మట్టం పడిపోతే.. రిజర్వాయర్లో ఉన్న అప్రోచ్ కెనాల్ (కిలోమీటర్ పొడవు) వచ్చే నీరు బావిలోకి చేరుతుంది. అక్కడ నుంచి మోటర్ల ద్వారా నీటిని పంపింగ్ చేస్తారు. మోటారు 300 క్యూసెక్కుల నీటిని పంప్ చేస్తుంది. అయితే ప్రస్తుతం రిజర్వాయర్లో 519 అడుగులు మాత్రమే నీటి నిల్వ ఉండటంతో అప్రోచ్ కెనాల్కు నీరు అందడం లేదు. ఈ నేపథ్యంలో ఈ నెల 15న నీటి విడుదల నిలిపివేశారు. వరి పంట మరో 15 రోజుల్లో కోతకు వచ్చే సమయంలో నీటి విడుదల నిలిచిపోవడంతో వారం రోజుల్లోనే పంటలు ఎండుముఖం పట్టాయి. రైతుల విజ్ఞప్తి మేరకు అధికారులు అప్రోచ్ కెనాల్లో రెండు రోజులుగా భారీ ఎక్స్కవేటర్తో మట్టి తొలగిస్తున్నారు. రోజు రోజుకు నీరు అడుగంటుతుంది. జలాశయంలోని నీటి మట్టం 515 అడుగుల చేరితే అప్రోచ్ కెనాల్ ఎంతలోతు తీసినా నీరు అందే పరిస్థితి ఉండదని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కాల్వకు నీటి రాక కలగానే మిగిలి అవకాశం ఉంది..

పది వేల ఎకరాలు ప్రశ్నార్థకం..

లో లెవల్ వరద కాల్వ పెద్దవూర మండలం పులియతండా వద్ద ప్రారంభమై 85 కిలోమీటర్ల దూరంలో ఉన్న మాడ్గులపల్లి మండలం మొల్కపట్నం వద్ద 85వ కిలోమీటర్ల వద్ద ముగుస్తుంది.. దీని పరిధిలో పెద్దవూర, కనగల్, అనుముల, నిడమనూరు. త్రిపురారం, మాడ్గులపల్లి మండలాల్లో మొత్తం 42 బ్రాంచ్ కెనాల్ పరిధిలో 50వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడింది. కాల్వ పరిధిలో 30 పెద్ద చెరువులు, 20 చిన్న కుంటలు ఉన్నాయి.. సాగర్ రిజర్వాయర్ నిండుగా ఉండటంతో ఈ ఏట నిర్విరామంగా సాగు నీటి విడుదల జరిగింది.. భూములు జాలు పడుతుండటంతో రైతులు బత్తాయి తోటలు తొలగించారు. మెట్ట పంట వేసే ప్రాంతాల్లోను భారీగా సాగు చేపట్టారు. ప్రస్తుతం 45 వేల ఎకరాల వరకు వరి సాగు చేసినట్లు అధికారుల అంచనా.. ప్రస్తుతం పంటలన్ని మరో 15 రోజు ల్లో కోతకు వస్తాయి. అదే సమయంలో నీటిమట్టం పడిపోవడంతో వరద కాల్వ నీరు నిలిచి పోయింది. చాలా మంది రైతులు ప్రత్యామ్నాయంగా ఉన్న బోర్ల ద్వారా పంటలు కాపాడుకోవడానికి విశ్వప్రయత్నా లు చేస్తున్నారు. మరికొందరు రైతులు ముందుగా పంటలు కోతలు పూర్తయిన రైతుల వద్ద నుంచి నీటిని కొనుగోలు చేసి పంటలు ఎండిపోకుండా అష్టకష్టాలు పడుతున్నారు. పూర్తిగా వరద కాల్వ ద్వారా ఆధార పడి సుమారు 5 వేల ఎకరాల వరకు ఉం టుంది. అనుముల మండలం రామడుగులో సుమా రు 9వేల ఎకరాలు వరి పంట సాగు కాగా ప్రస్తుతం వందెకరాలు, కనగల్తో మండలంతో పాటు నిడమనూరు మండలంలోని గుంటిపల్లి, మాడ్గులపల్లి మం దలం గారకుంట పాలెం, కన్నెకల్, మర్రిగూడెం, త్రిపురారం మండలం కొణతాలపల్లి, దుగ్గేపల్లి, జి. అన్నారంతో పాటు పలు గ్రామాల్లో వందల ఎకరాల సాగు ప్రశ్నార్థకరంగా మారింది. ఏప్రిల్ 15 వరకు నీటి విడుదల ఉంటుందనే ఆశతో పంటల సాగు చేపట్టిన రైతులు నీరు అందక పోవడంతో ఎకరానికి పెట్టుబడి రూ.30వేలు కాగా 15 కోట్లు వరకు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. ఉష్ణోగ్రతలు పెరగడంతో ఇసుక నేలలు కావడంతో బోర్ల ద్వారా నీటిని అందిస్తున్న పంటలకు నీరు సరిపోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో 20 రోజులు నీటిని విడుదల చేయాలని తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఐదెకరాల పొలం ఎండుతోంది



ఐదెకరాల్లో వరద కాల్వ ఆధారంగా వరి సాగు చేశాను. మరో 15 రోజుల యితే పంట చేతికొచ్చే దశ లో కాల్వకు నీటి విడుదల ఆగిపోయింది. ఇప్పటికి వారం రోజులైంది.. ఎర్ర నేలలు కావడంతో నీటి తడి లేక పంట నిలువునా ఎండిపోతుంది.. ఏం చేయాలో అర్థం కావడం లేదు. ఇప్పటికే ఎకరానికి రూ.30 వేల వర కు పెట్టు బడి పెట్టా. నీటిని విడుదల చేసి పంటను కాపాడాలి..

- వెంకటేశ్వర్లు, రైతు, రామడుగు,అనుముల మండలం

నీరు విడుదల చేయాలి



వరద కాల్వ ఆధారంగా ఆరెకరాల్లో వరి సాగు చేశారు. తీరా పంట చేతికొచ్చే దశలో కాల్వకు నీరు బంద్ అయింది. పంట కళ్ల ముందే ఎండిపోతుంది.. ఎండలు పెరిగిపోవడంతో ప్రత్యామ్నాయంగా బోర్లు నీరు అందించినా పొలం పారడం లేదు. పెట్టిన నీళ్లు పెట్టినట్లుగా పోతున్నాయి తప్పమడి కూడ పారడం లేదు. ఇప్పటి వరకు రూ.1.80 లక్షలు పెట్టుబడి పెట్టా. కాల్వకు నీటి విడుదల చేస్తే తప్ప పంట చేతి కొచ్చే పరిస్థితి లేదు.. ప్రభుత్వం ఆదుకోవాలి..

- బారెడ్డి వెంకట్రెడ్డి, గుంటిపల్లి, నిడమనూరు మండలం

పంటను బతికించడానికి పాట్లు పడుతున్నాం



వరద కాల్వకు మా మండలం చివరిది కావడంతో నీరు రావడం ఆలస్యమైంది. జనవరి 20 తరువాత నాట్లు వేశాం. ప్రస్తుతం పంట పొట్ట దశలో ఉంది. ఈ సమయంలో నీరు అవసరం అధికంగా ఉంటుంది. వారం రోజుల నుంచి సాగు నీరు రావడం లేదు. పంట ఎండు ముఖం పట్టింది.. పంటను బతికించుకోవడానికి దూరప్రాంతంలో ఉన్న బోర్ల ద్వారా నీటి తీసుకురావడానికి పడరాని పాట్లు పడుతున్నాం. కాల్వకు నీరు అందడం లేదని అధికారులు చెబుతున్నారు.

- దేవిరెడ్డి అశోక్రెడ్డి, మర్రిగూడెం, మాడ్గులపల్లి మండలం

చిత్రకళా నిలయంగా 'దాసి' సుదర్శన్ నివాసం



పోస్టర్ను ఆవిష్కరిస్తున్న పాండురంగారావు, తదితరులు

నాగార్జునసాగర్,మార్చి23(ఆంధ్రజ్యోతి):నాగార్జునసాగర్ హిల్కాలనీకి చెందిన ప్రముఖ చిత్రకారుడు, దాసి జాతీయ అవార్డు గ్రహిత, సీనియర్ జర్నలిస్టు పట్లంపల్లి సుదర్శన్ ఇంటిని చిత్ర కళానిలయంగా ప్రారంభించనున్నట్లు మట్టి మనిషి పాండురంగారావు తెలిపారు. సాగర్లో ఆదివారం దాసి సుదర్శన్ ఇంటి వద్ద చిత్రకళా నిలయం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 1న దాసి సుదర్శన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభను ఏర్పాటు చేసి ఇంటిని చిత్ర కళా నిలయంగా ప్రారంభించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రముఖ కార్టునిస్టు నర్సింగరావు, మట్టిమనిషి పాండురంగారావు, సెక్యూలర్ రైటర్స్ ఫోరం జిల్లా కన్వీనర్ కస్తూరి రమణ, ప్రసాదు, అజయ్, వంశీ పాల్గొన్నారు.

పోరాటాల ఫలితమే ప్రణయ్ హంతకులకు ఉరిశిక్ష



ప్రణయ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నేతలు

మిర్యాలగూడ, మార్చి 23(ఆంధ్రజ్యోతి): పోరాటాల ఫలితంగానే ప్రణయ్ హంతకులకు ఉరిశిక్ష ఖరారైందని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జయరాజు, ప్రధాన కార్యదర్శి అభినవ్ బూరం అన్నారు. ఆదివారం ప్రజా సంఘాల నేతలతో కలిసి మిర్యాలగూడలో ప్రణయ్ కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రణయ్ హంతకులకు ఉరిశిక్ష, జీవితఖైదును విధిస్తూ కోర్టు వెలువరించిన తీర్పును స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఏడేళ్లపాటు సాగిన న్యాయపోరాటంలో ధృడంగా నిలబడిన ప్రణయ్ తల్లిదండ్రులు బాలస్వామి ప్రేమలత, ప్రణయ్ భార్య అమృత పోరాట పటిమ అందరికీ స్ఫూర్తి దాయ కమన్నారు. కేసును కోర్టులో వాదించి గెలిపించిన ప్రత్యేక న్యాయవాది దర్శనం నర్సింహ, హైకోర్టు న్యాయవాది రఘునాథ్ కృషి అభినందనీయమని చెప్పారు. ప్రణయ్, అమృత వారి కుటుంబ సభ్యుల వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ తప్పుడు ప్రసారాలు చేస్తున్న టీవీ ఛానెల్స్ యూట్యూబ్ చానెల్స్పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కోర్టు తీర్పును వక్రీ కరిస్తూ తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్న మీడియా యాజమాన్యాలపైకోర్టు ధిక్కరణ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు డా.జాడి రాజు, ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బీసం రామయ్య, కేఎన్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అలివేలు, మౌజం హుస్సేన్, కుందా శ్రీనివాస్, నాగార్జునరావు, నాగేంద్రమ్మ, చింత పద్మ, సురేష్ పాల్గొన్నారు.

మిత్రపక్షంగా ఉన్నా పోరాడుతాం

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు



సమావేశంలో మాట్లాడుతున్న గోద శ్రీరాములు

ఆలేరు, మార్చి 23(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంలో సీపీఐ మిత్రపక్షంగా ఉన్నా, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశానికి హాజరైన సందర్భంగా మాట్లాడారు. మండలంలోని కొలనుపాకలో ఇల్లు లేని పేదలు చాలా మంది ఉన్నారని, వారికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. కలెక్టర్ స్పం దించి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అదేవిధంగా కృషి చేయాలన్నారు. సమావేశంలో నాయకులు వెంకటేశ్, కనకయ్య, పరశురాములు, పి.రవి, పోతు ప్రవీణ్, ఆంజనేయులు, స్వామి, భవాని, సంపత్ పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

చిట్యాలరూరల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి శివారులోని రామలింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 28 వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి. 27న రథోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు, 28న పార్వతీపరమేశ్వరులు గ్రామ గర్భగుడి ప్రవేశం నిర్వహించనున్నారు.

భక్తజనసంద్రం యాదగిరిక్షేత్రం

- తిరువీధుల్లో భక్తుల రద్దీ
- దర్శించుకున్న 45వేల మంది భక్తులు
- యాదగిరీశుడి నిత్యాదాయం రూ.49.28లక్షలు

యాదగిరిగుట్ట, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులతో ఆదివారం యాదగిరికొండ సందడిగా మారింది. వారాంతపు సెలవురోజు కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వాహనాల్లో తరలివచ్చారు. సుమారు 45వేల మంది భక్తులు క్షేత్ర దర్శనానికి రాగా, ప్రత్యేక, ధర్మదర్శన క్యూలైన్లలో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులతో సందడి నెలకొంది. ప్రత్యేక దర్శనాలకు గంట, ధర్మదర్శనాలకు రెండు గంటల సమయం పట్టింది. ప్రధానాలయం, కల్యాణోత్సవం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, ప్రసాద విక్రయశాలలు భక్తులతో సందడిగా మారాయి. ఆలయ ఉత్తర దిశలో భక్తులు ఫొటోలకు పోటీపడ్డారు. తిరువీధుల్లో భక్తులకోసం తాగునీరు ఏర్పాటుచేశారు. అదేవిధంగా భక్తులను కొండపైకి తరలించేందుకు అధికారులు ఏర్పాట్లుచేశారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.49,28,666 ఆదాయం సమకూరినట్లు ఈవో భాస్కర్రావు తెలిపారు.

శాస్త్రోక్తంగా నిత్యపూజలు

సుప్రభాత సేవతో స్వామి, అమ్మవారిని మేల్కొల్పిన అర్చకులు, నిత్యపూజలు సంప్రదాయరీతిలో నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభువులకు అభిషేకం, అర్చనలు, ప్రాకార మండపంలో హోమం, నిత్య కల్యాణపర్వాలు వైభవంగా నిర్వహించారు. పాతగుట్ట స్వామి అమ్మవారికి నిత్య పూజలు ఘనంగా నిర్వహించారు. శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామివారికి నిత్య పూజలు, రుద్రహవన పూజలు, శైవాగమరీతిలో జరిగాయి. రాత్రి మహానివేదన, శయనోత్సవాలతో ఆలయ ద్వారబంధనం చేశారు. స్వామి వారి హుండీ లెక్కింపు ఈ నెల 26న (బుధవారం) నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. కొండకింద వ్రత మండపంలో ఉదయం 7గంటలకు లెక్కింపు ప్రారంభించనున్నట్లు వివరించారు.





యాదగిరిగుట్ట ప్రధాన ఆలయం క్యూలైన్లలో భక్తుల రద్దీ, ఉత్సవమూర్తులకు నిత్యపూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

లక్ష్మీపురం మేజర్ కాల్వకు గండి

- డ్రాపులను పగులగొట్టిన రైతులు
- స్పందన లేని ఇరిగేషన్ శాఖాధికారులు

గరిడేపల్లి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి నీరు వెళ్లే మేజర్ కాల్వ డ్రాపును కాల్వ కింది రైతులు పగులగొట్టి పంట పంట పొలాలకు నీరు పెట్టుకుంటున్నారు. అధికారులు అప్పన్నపేట, సుభాష్నగర్, అబ్బిరెడ్డిగూడెం, లక్ష్మీపు రం గ్రామల రైతులకు నీరందించే ఉద్దేశ్యంతో అక్కడ డ్రాపును ఏర్పాటు చేశారు. కింది పొలాల రైతులు అక్కడ ఉన్న డ్రాపును పగులగొట్టి నీటిని కిందకు తీసుకెళ్త న్నారు. అక్కడ డ్రాపు ఉంటేనే ఆ పరిధిలోని పొలాలకు నీరు అందుతుంది. డ్రాపు ను క్రింది పొలాల రైతులు పగలగొట్టి నీరు తీసుకెళ్తుండడంతో కొందరు రైతులు పంట చివరి దశలో మా పొలాలు ఎండుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

టీబీబీఎస్ రాష్ట్ర శాశ్వత చైర్మన్గా వెన్నంపల్లి

భువనగిరి(కలెక్టరేట్), భువనగిరి టౌన్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య(టీబీబీఎస్) శాశ్వత చైర్మన్గా వెన్నంపల్లి జగన్మోహన్శర్మ ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. యాదాద్రిభువనగిరి జిల్లాకేంద్రంలోని స్వర్ణగిరి ఆలయ ప్రాం గణంలో సంఘం రాష్ట్ర కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా మోత్కూరి రామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా వైద్య ప్రభాకరశర్మ, కోశాధికారిగా సముద్రాల విజయ సారథి ఎన్నికయ్యారు. ఎన్నికల అధి కారిగా దేశపతి రాజశేఖరశర్మ వ్యవహరించారు. బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని జగన్మోహన్శర్మ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఉదయమర్రి క్రిష్ణమూర్తి, మారుమాముల వెంకటరమణశర్మ, జోషి గోపాల్ శర్మ, ముని పల్లె శ్రీనివాస్, భాస్కరమూర్తి, రఘునం దన్, నాగరాజు, శశి ధర్, అనిల్ కుమార్ ఉన్నారు.



సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	520.10
టీఎంసీలు	149.4580
ఎడమకాల్వకు నీటి విడుదల	6.791
కుడికాల్వకు	7.033
విద్యుత్ కేంద్రం ద్వారా	నిల్
క్రస్ట్ గేట్ల ద్వారా	నిల్
ఎస్ఎల్బీసీ ద్వారా	1.800 క్యూసెక్కులు
వరద కాల్వ ద్వారా	నిల్
ఇన్ఫ్లో	15.079
అవుట్ఫ్లో	15.624

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	33.62 టీఎంసీలు
గేట్ల ద్వారా	నిల్
అవుట్ఫ్లో	300 క్యూసెక్కులు
ఇన్ఫ్లో	300 క్యూసెక్కులు

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46 (టీఎంసీలు)
ప్రస్తుత నీటి మట్టం	627.59 అడుగులు
టీఎంసీలు	1.10 (టీఎంసీలు)
కాల్వలకు విడుదల	568.17 క్యూసెక్కులు
ఇన్ఫ్లో	నిల్
అవుట్ఫ్లో	606.12క్యూసెక్కులు

పోచంపల్లి బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న బ్యాంకు చైర్మన్ తడక రమేష్

భూదాన్పోచంపల్లి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు అధునాతన సాంకేతికతతో ఖాతాదారులకు సేవలు అందిస్తోందని సేవలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు చైర్మన్ తడక రమేష్ కోరారు. యాదాద్రిభువనగిరి జిల్లా భూదాన్పోచంపల్లి పట్టణంలోని ది పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 50వ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకు వాటాధనం 31-03-2024 నాటికి రూ.6కోట్ల 83లక్షలు ఉండగా, 20-03-2025 నాటికి రూ.8కోట్ల51 లక్షలకు చేరిందన్నారు. బ్యాంకు ప్రస్తుతం 10బ్రాంచ్లతో కార్యకలాపాలు కొనసాగిస్తోందన్నారు. మరో నాలుగు శాఖలు తుర్కయంజాల్, ఇబ్రహీంపట్నం, ఆమన్గల్, కల్వకుర్తి పట్టణాల్లో త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. మరో ఎనిమిది నూతన బ్రాంచీల ఏర్పాటుకు ఆర్బీఐ అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు. మొత్తం 22 బ్రాంచీలకు బ్యాంకు విస్తరించనుందన్నారు. బ్యాంకు సీఈవో సీత శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులకు దీటుగా అధునాతన సేవలు అందిస్తున్నామని అన్నారు. సైబర్ మోసాల పట్ల ఖాతాదారులు జాగరూకతతో ఉండాలన్నారు. సమావేశంలో సీఈవో సీత శ్రీనివాస్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి వెంకటబాల సుబ్రహ్మణ్యం, ఏలె హరిశంకర్, సూరెపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్లస్వామి, బిట్టు భాస్కర్, మక్తాల నర్సింహ, మాజీ చైర్మన్ సీత హరినాథ్, బ్యాంకు సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, మేనేజర్ రచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'పునరావాసం కల్పించాలి'

మర్రిగూడ, మార్చి 23(ఆంధ్రజ్యోతి): పునరావాసం కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని నర్సిరెడ్డిగూడెం ముంపు బాధిత ఆవేదన వ్యక్తం చేశారు. చర్లగూడ రిజర్వాయర్ కట్ట నిర్మాణ పనులను నిర్వాసితులు ఆదివారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చర్లగూడ రిజర్వాయర్ కట్ట నిర్మాణ పనులు చేపడుతున్నారని, అధికారులు కాలం గడుపుతూ రిజర్వాయర్ పనులు చేపడుతున్నారే తప్ప తమకు పునరావాసం కల్పించడం లేదని వాపోయారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ కృష్ణారెడ్డి నిర్వాసితులతో మాట్లాడారు. త్వరలో పునరావాసం కల్పిస్తామని చెప్పినా బాధితులు ససేమిరా అన్నారు. అధికారులతో చర్చించామని ఎస్ఐ చెప్పడంతో బాధితులు వెనుదిగిరారు. తర్వాత పనులు ప్రారంభమయ్యాయి.

సేవా కార్యక్రమాలకు దాతలు సహకరించాలి



దాతలను సన్మానిస్తున్న హైకోర్టు జడ్జి కునూరు లక్ష్మణ్గౌడ్

రామన్నపేట, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): సేవా కార్యక్రమాలకు దాతలు ముందుకు రావాలని హైకోర్టు జడ్జి జస్టిస్ కునూరు లక్ష్మణ్గౌడ్ అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో గ్రంథాలయ నిర్మాణానికి సహకరించిన దాతలను ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. గ్రామంలో గ్రంథాలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఐక్యంగా ఉండి గ్రామ అభివృద్ధికి సహకరించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షులు తిమ్మాపురం మహేందర్రెడ్డి, మాజీ ఎంపీటీసీ కూరెళ్ల నర్సింహాచారి, గోవర్ధనచారి తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి వాహనసేవ పీట బహూకరణ

నార్కట్‌పల్లి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లిలోని వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానానికి చెర్వుగట్టు దేవస్థాన మాజీ చైర్మన్ దంపతులు మేకల అరుణరాజిరెడ్డి దంపతులు వాహన సేవ పీటను ఆదివారం ఆలయానికి బహూకరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు దోసపాటి ప్రసాద్, అయితరాజు రమేష్, పసునూరి శ్రీనివాస్, దుబ్బాక శ్రీధర్, సామ కొండల్‌రెడ్డి, దోసపాటి కోటయ్య, వేణు, రఘు, రాములు, రవి, శివ పాల్గొన్నారు.

మ్యాప్ మిస్ మ్యాచ్!


నార్కట్‌పల్లి మండలంలోని ఓ గ్రామంలో డిజిటల్ క్రాప్ సర్వే చేస్తున్న ఏఈవో (ఫైల్)

- నార్కట్‌పల్లి క్లస్టర్‌లో డిజిటల్ క్రాప్ సర్వేకు ఆటంకం..
- నార్కట్‌పల్లి సర్వే నెంబర్లు... నక్కలపల్లిలో
- మాండ్రలో శాటిలైట్ మ్యాప్‌లో ఒకరు... లొకేషన్‌లో మరొకరు
- జిల్లా వ్యవసాయాధికారి దృష్టికి సమస్య

నార్కట్‌పల్లి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ శాఖలో ఖచ్చితమైన వివరాల నమోదు, పారదర్శకత, భవిషత్ ప్రణాళిక అంచనా కోసం చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే (డీసీఎస్) నార్కట్‌పల్లి మండలంలోని రెండు గ్రామాల్లో ఇంకా ప్రారంభం కాలేదు. డీసీఎస్ కోసం సర్వే ఆఫ్ ఇండియా ద్వారా అందజేసిన సాఫ్ట్‌వేర్‌లో సాంకేతిక లోపాలే ఇందుకు కారణమని తెలిసింది. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో ఈ డీసీఎస్‌ను నిర్వహిస్తోంది. మహిళ ఏఈవో అయితే 1800 ఎకరాలు, పురుష ఏఈవోలకు 2వేల ఎకరాలకు తగ్గకుండా సర్వే చేసేలా నిర్దేశించారు. ఈ ప్రకారం మండలంలో మొత్తం 5 వ్యవసాయ క్లస్టర్లు ఉండగా 9400 ఎకరాల్లో డీసీఎస్ చేయాల్సి ఉంది. నార్కట్‌పల్లి క్లస్టర్ మినహా మిగతా నాలుగు క్లస్టర్లలో యాసంగి వరికోతల ప్రారంభం నాటికి డీసీఎస్ పూర్తికానుంది. నార్కట్‌పల్లి క్లస్టర్ పరిధిలోని నార్కట్‌పల్లి, మాండ్ర గ్రామాల్లో మాత్రం సర్వే చేయడానికి కుదరడం లేదు.

సాంకేతిక లోపాలతో...

డిజిటల్ సర్వే కోసం ఏఈవోల క్రాప్ బుకింగ్ యాప్‌లో అందజేసిన సాఫ్ట్‌వేర్ వివరాల్లో సాంకేతిక లోపాలతో డీసీఎస్ చేయడానికి వీలు పడటం లేదని తెలిసింది. సర్వే ఆఫ్ ఇండియా శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా రూపొందించి ఎంపిక చేసి ఇచ్చిన సర్వే నెంబరులకు సంబంధించిన భూముల్లోనే ఈ డీసీఎస్ చేయాల్సి ఉంది. అయితే నార్కట్‌పల్లి పట్టణానికి సంబంధించి 105 సర్వే నెంబర్లు ఉండగా వీటిలో చాలా వరకు ఇదే మండలంలోని నక్కలపల్లి రెవెన్యూ గ్రామంలో చూపిస్తున్నాయి. దీంతో డిజిటల్ క్రాప్ సర్వే చేయడం సాధ్యం కావడం లేదు. ఇదిలా ఉంటే ఇదే క్లస్టర్ పరిధిలోని మాండ్రలో మొత్తం 200కు పైగా సర్వే నెంబర్లు ఉన్నాయి. శాటిలైట్ మ్యాపింగ్‌కు క్షేత్రస్థాయిలో భూమి వివరాలు మిస్ మ్యాచ్ అవుతున్నాయి. ఉదాహరణకు 210 సర్వే నెంబర్ వెంకటయ్య అనే రైతుకు చెందినది అనుకుందాం. కానీ డీసీఎస్ కోసం క్షేత్రస్థాయిలో వెళ్లి చూస్తే ఆ సర్వే నెంబర్‌లో వేరొక రైతు ఉంటున్నాడు. దీంతో డీసీఎస్ నమోదు చేయడం కుదరడం లేదు.

డీఏవో దృష్టికి తీసుకెళ్లాం

నార్కట్‌పల్లి, మాండ్ర గ్రామాల్లో డిజిటల్ క్రాప్ సర్వే చేయడానికి ఎదురైన సాంకేతిక లోపాల ను, సమస్యను జిల్లా వ్యవసాయాధికారి దృష్టికి తీసుకెళ్లాం. శాటిలైట్ మ్యాపింగ్‌కు క్షేత్రస్థాయిలో మిస్ మ్యాచ్ అవుతున్న తీరును వివరించాం. జిల్లాలో ఇంకా మూడు చోట్ల ఇదే తరహా సాంకేతిక సమస్య తలెత్తిందని సాంకేతిక సమస్యను పరిష్కరించగానే డీసీఎస్‌ను పూర్తిచేస్తాం.

- కె.గౌతమ్, ఏవో, నార్కట్‌పల్లి


వ్యవసాయ భూమిలో పూడ్చని బోరుబావి

బోరుతో పొంచి ఉన్న ప్రమాదం

మునుగోడు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో వ్యవసాయ పొలాల్లో సాగు నీళ్ల కోసం వేసిన బోర్లు పడకపోవటంతో వాటిని పూడ్చకుండా నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. దీంతో నోళ్లు తెరిచి ఉన్న బోరు బావులతో ముప్పు పొంచి ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పొలాల్లో దర్శనమిస్తున్న బోరు గుంతలను ఎవరూ పట్టించుకోవటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ పంటల సాగు కోసం వేసిన బోర్లను నీళ్లు పడకుంటే ఆ బోరు బావులను వెంటనే పూడ్చకుండా వదిలేయటంతో సమస్య నెలకొంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలా వదిలేయటంతో వివిధ ప్రాంతాల్లో పిల్లల ప్రాణాల మీదకు వస్తున్నాయి. మునుగోడు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని నార్కట్‌పల్లి రోడ్డు వెంట గల స్థానిక కాల్వకట్ట సమీపంలో పెద్దచెరువు ఎగువన ఓ రైతు తన పొలంలో పూడ్చకుండా రాతి బండను పైనుంచి కప్పుగా ఉంచి పూర్తి అజాగ్రత్తగా వదిలేశారు. కొద్దిరోజుల క్రితం బోరు వేస్తే నీళ్లు పడకపోవటంతో అదే విధంగా వదిలేయడంతో బోరు బావి ప్రమాదకంగా మారి దర్శనమిస్తున్న దృశ్యం.

ఎండిన పంటకు నష్టపరిహారం ఇవ్వాలి


కొండకిందిగూడెంలో ఎండిన వరి పంటను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

కేతేపల్లి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): ప్రస్తుత యాసంగి సీజన్‌లో పంట ఎండి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చిన వెంకులు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం పార్టీ నాయకులతో కలిసి మండలంలోని కొండకిందిగూడెం గ్రామంలో ఎండిన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ ఆయకట్టేతర గ్రామాలుగా ఉన్న కొర్లపహాడ్, ఇనుపాముల, కొండకిందిగూడెం, బండపాలెం, ఇప్పలగూడెం, గుడివాడలో చెరువులు, కుంటల్లో నీరు అడుగంటి వాటి ఆయకట్టులో సాగు చేసిన వరి పంటకు నీరు అందని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సీహెచ్.లూర్దు మారయ్య, నాయకులు అల్లి ప్రభాకర్, వెంకన్న, పాల్వాయి కేశవులు, మల్లయ్య, పుల్లమ్మ, వెంకట్‌రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం

మునుగోడు: గ్రామాల్లో నెలకొన్న ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పోరుబాట నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బండా శ్రీశైలం తెలిపారు. మునుగోడులో సీపీఎం పోరుబాటను ప్రారంభించారు. మండలకేంద్రంలోని పలు వీధుల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో సమస్యలను పరిష్కరించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా పాలన పేరుతో ఇన్‌చార్జి అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించి నిధులు మంజూరీ చేయకపోవటంతో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, నాయకులు కట్ట లింగస్వామి, మిర్యాల భరత్‌కుమార్, వరికుప్పల ముత్యాలు, యాసరాణి శ్రీను, లింగస్వామి, యాదయ్య, శంకర్ పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయసాధనకు కృషి చేయాలి


నల్లగొండలో భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నల్లగొండరూరల్, మార్చి23(ఆంధ్రజ్యోతి): దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్ ఆశయసాధన కోసం యువత కృషి చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీరారి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మగ్దుం భవన్లో భగత్‌సింగ్ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భగత్‌సింగ్ ఉద్యమ స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కోరారు. నేటి యువత మత్తు పదార్థాలకు డ్రగ్స్‌కు అలవాటు పడకుండా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దం నవీన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శంకర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

● శాలిగౌరారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో భగత్‌సింగ్ వర్థంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, డీవైఎఫ్ఐ మండల కన్వీనర్ బట్ట సైదులు, నాయకులు తేలుకుంట్ల జగన్, సిరిపంగి అంజి, వెంకన్న, అంజి, లింగయ్య, లింగయ్య పాల్గొన్నారు.

● మర్రిగూడ మండల కేంద్రంలో పలు పార్టీల నాయకులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటంపేట బాలయ్య, ఏర్పుల యాదయ్య, లింగయ్య, రాములు, షరీఫుద్దీన్, నీలకంఠ రాములు, మహేందర్, రామలింగాచారి, అశోక్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

● మునుగోడులో బీఆర్ అంబేడ్కర్ చౌరస్తాలో సీపీఎం, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్థంతిని వేడుకలను వేర్వేరుగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీశైలం సీపీఐ, సీపీఎం అనుబంధ సంఘాల నాయకులు చాపల శ్రీను, సాగర్ల మల్లేష్, ఉప్పరబోయిన సతీష్, మిర్యాల భరత్, వరికుప్పల ముత్యాలు, దుబ్బ వెంకన్న, శ్రీనివాస్, శంకర్, శ్రీను, లింగస్వామి, యాదయ్య, లింగస్వామి, ఆంజనేయులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలను విస్తృతం చేయాలి



లయన్స్ క్లబ్ నూతన గవర్నర్‌గా ఎన్నికైన మదన్‌మోహన్, కార్యవర్గం

నల్లగొండ క్రైం, మార్చి 23(ఆంధ్రజ్యోతి): నల్లగొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్‌గా రేపాల మదన్‌మోహన్, వైస్ డిస్ట్రిక్ 1 గవర్నర్‌గా కేవీ ప్రసాద్, వైస్ డిస్ట్రిక్ 2 గవర్నర్‌గా కోడే సతీష్‌కుమార్ ఎన్నికయ్యారు. నల్లగొండ పట్టణంలో ఆదివారం జరిగిన లయన్స్ క్లబ్ 15వ వార్షిక జిల్లా సమావేశంలో జరిగింది. ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ ఇంటర్ నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబూరావు హాజరై మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలను అన్ని ప్రాంతాల్లో విస్తరింపజేయాలని అన్నారు. క్లబ్ సభ్యులు సేవే పరమావధిగా భావించి సేవలందించాలన్నారు. క్లబ్‌లో సభ్యులను చేర్పించాలని కోరారు. అనంతరం జరిగిన గవర్నర్ పదవులకు జరిగిన ఎన్నికలో రేపాల మదన్‌మోహన్ భారీ మెజారిటీతో గెలుపొందారు. జిల్లా గవర్నర్ లయన్ యారాల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో లయన్స్ నాయకులు దీపక్ భట్టాచార్య, రాజిరెడ్డి, నరేందర్‌రెడ్డి, తీగల మోహన్‌రావు, గోలి అమరేందర్‌రెడ్డి, జగిని బీమయ్య, సీహెచ్.శివప్రసాద్, కేవీ ప్రసాద్, అమృతపల్లి కోటేశ్వరరావు, డాక్టర్ మోహన్‌రెడ్డి, ధార కృష్ణారావు, నేతి రఘుపతి, మురళీకృష్ణ, మురళీధర్‌రావు, జిల్లా కార్యదర్శి శివశంకర్, సింహాద్రి, కోశాధికారి మురళీధర్‌రెడ్డి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మకు నాగహారతి పూజలు


అమ్మవారికి హారతినిస్తున్న అర్చకుడు మల్లాచారి

కనగల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద ఆదివారం భక్తజన జాతర సాగింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో కుంకుమ అభిషేక పూజలు జరిపించి బోనం నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ముఖ్య అర్చకుడు నాగోజు మల్లాచారి అమ్మవారికి విశేష అలంకరణ చేసి నాగహారతిచ్చి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈవో జయరామయ్య ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది భక్తుల రద్దీకి అనుగుణంగా తగు ఏర్పాట్లు చేశారు.

యాదవులు ఐక్యతతో రాజకీయంగా ఎదగాలి

● *అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు కొండల్‌యాదవ్*


నియామక పత్రాలు అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల కొండల్‌యాదవ్

నాంపల్లి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): యాదవులు ఐక్యతతో ముందుకు సాగి రాజకీయాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అఖిలభారత యాదవ మహా జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల కొండల్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన యాదవ ఆత్మీయ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక ఎన్నికల్లో యాదవుల ఐక్యమత్యంతో ఉండి యాదవ సోదరుల గెలుపునకు ప్రతి ఒక్క యాదవ్ కృషి చేయాలన్నారు. దేశ జనాభాలోనే అధికంగా ఉన్న యాదవులు రాజకీయంగా వెనకబడడానికి యాదవులు ఐక్యంగా ఉండకపోవడమే కారణమని అన్నారు. రానున్న ఏ ఎన్నికలలోనైనా యాదవులు ముందుండాలన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి లొడంగి గోవర్ధన్‌యాదవ్ సమక్షంలో నూతన కమిటీ అధ్యక్షుడిగా అబ్బనబోయిన రమేష్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పచ్చిపాల రామానుజన్‌యాదవ్, మండల కార్యదర్శిగా పంగ ఈశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి జిల్లా అధ్యక్షుడు నియామకపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కొత్తగుల్ల కొండల్ యాదవ్, బెల్లి సత్తయ్య, నర్సింహయాదవ్, నేతల ఆంజనేయులుయాదవ్, పంగ రామ్మోహన్‌యాదవ్, బట్టు జగన్‌యాదవ్, యాదవులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌కు సన్మానం


ఎమ్మెల్సీ దయాకర్‌ను సన్మానిస్తున్న మాలమహానాడు నాయకులు

నల్లగొండ క్రైం, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన అద్దంకి దయాకర్‌ను నల్లగొండ జిల్లా మాల మహానాడు, మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో కలిసి ఘనంగా సత్కరించారు. శాలువా, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బోగిరి విజయ్‌కుమార్, నాయకులు ఈసం మారయ్య, మాల ఉద్యోగ సంఘాల జిల్లా కన్వీనర్ అద్దంకి బుచ్చిరాములు, నాయకులు అద్దంకి రవి, గాలి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

● కనగల్: ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌ను జాతీయ మాలల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు మండలంలోని పగిడిమర్రి గ్రామానికి చెందిన అద్దంకి రవీందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దయాకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సత్కరించారు.

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా రూప


నియామకపత్రం అందుకుంటున్న రూప

నల్లగొండ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నల్లగొండ జిల్లాకు చెందిన దుబ్బ రూప అశోక్‌సుందర్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో దుబ్బ రూపను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దుబ్బ రూప మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను అర్హులైన వారికి అందేవిధంగా ప్రయత్నిస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన మంత్రి వెంకట్‌రెడ్డికి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

సమావేశాన్ని విజయవంతం చేయాలి

కనగల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): చండూరులో ఈ నెల 26వ తేదీన జరిగే టీయూడబ్ల్యూజే, ఐజేయూ జిల్లా స్థాయి కార్యవర్గ సమావేవానికి వర్కింగ్ జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే, ఐజేయూ మండల అధ్యక్షుడు సుంకిరెడ్డి జగాల్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ సత్యం, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రెస్‌అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, టీయూడబ్ల్యూజే, ఐజేయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విరహత్ అలీ, కె.రాంనారాయణ, జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రధానకార్యదర్శి కలిమల నాగయ్య హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

సర్వీస్ రోడ్లు పూర్తిచేయాలి

నార్కట్‌పల్లి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): సర్వీస్ రోడ్లను సత్వరమే పూర్తిచేయాలని మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న డిమాండ్ చేశారు. మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో గ్రామస్థులు నిర్వహించిన రాస్తారోకోలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్వీస్ రోడ్డు పనులు ప్రారంభించి నేటికి ఆరు నెలలవుతున్నా నేటికీ పూర్తి చేయలేదని అన్నారు. సర్వీస్ రోడ్డును 16 ఫీట్ల వెడల్పు చేయాల్సి ఉన్నా 8 ఫీట్లు మాత్రమే వేస్తున్నారని అన్నారు. భూ సేకరణ మాత్రం 16 ఫీట్ల కోసం సేకరించారని ఆరోపించారు. ప్రతీ నెలా అమావాస్యకు ఇతర పర్వదినాలకు పక్కనే ఉన్న చెర్వుగట్టు క్షేత్రానికి వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్డుతో గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి సర్వీస్ రోడ్డు పూర్తయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుమ్మరి శంకర్, చెరుకు పెద్దులు, దండు రవి, దండు నాగరాజు, అంతటి సత్యనారాయణ మేడి వాసు, అశోక్, దిలీప్, శంకర్, హుస్సేన్, లింగయ్య, సైదులు, ఎల్లయ్య, యాదయ్య, శ్రీను, సుగుణమ్మ, పార్వతమ్మ, రాములు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ


బిళ్లకంటి శ్రీకాంత్


పసునూరి శ్రీనివాస్

నార్కట్‌పల్లి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్య మహాసభ నార్కట్‌పల్లి మండల, పట్టణ, యువజన, మహిళా విభాగాల నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నార్కట్‌పల్లిలోని వాసవీభవన్‌లో ఆదివారం జరిగిన ఎన్నిక కార్యక్రమానికి పరిశీలకులుగా సంఘం జిల్లా అధ్యక్షుడు తేరటుపల్లి చంద్రశేఖర్, రాష్ట్ర నాయకుడు కాచం సత్యనారాయణ, వనమా మనోహర్, జయిని రాములు హాజరయ్యారు. ఆర్యవైశ్య మహాసభ మండల గౌరవాధ్యక్షునిగా ఇడుకుళ్ల బిక్షమయ్య, నూతన అధ్యక్షుడిగా బిళ్లకంటి శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడిగా పసునూరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యువజన విభాగం మండల అధ్యక్షుడిగా ఇడుకుళ్ల సంపత్, పట్టణ అధ్యక్షుడిగా పసునూరి సంపత్‌కుమార్, సభ్యులను ఎన్నుకున్నారు. మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా కర్నాటి రమాదేవి, కార్యదర్శిగా బండారు కవిత, పట్టణ కమిటీ అధ్యక్షురాలిగా నల్లగొండ స్వాతి, కార్యదర్శిగా గర్రె కళావతి సభ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో సంఘం మాజీ అధ్యక్షుడు పాల్వాయి భాస్కర్‌రావు, నాయకులు దోసపాటి ప్రసాద్, నల్లా వాసుదేవ్, దేవరశెట్టి నారాయణ పాల్గొన్నారు.

డ్వాబ్ సంస్థకు సొంత భవన సౌకర్యాన్ని కల్పించాలి

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావుకు విజ్ఞప్తి


బాబురావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న చొక్కారావు

నల్లగొండ, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): అనేక సంవత్సరాలుగా అంధ విద్యార్థుల అభివృద్ధితో పాటు సామాజిక సేవ కార్యక్రమాలను కొనసాగిస్తున్న డ్వాబ్ సంస్థకు హైదరాబాద్‌లో సొంత భవన సౌకర్యాన్ని కల్పించాలని ఏబీసీ ఉపాధ్యాక్షుడు, డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పొనుగోటి చొక్కారావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం లయన్స్ క్లబ్ ఇంటర్నేషల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబురావుకు ఆయన వినతిపత్రం సమర్పించారు. బాబురావు జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో డ్వాబ్ సొంత భవనం ఉంటే అంధుల సదస్సులను నిర్వహించడంతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలను రాజధాని నుంచి నిర్వహించడానికి వీలు ఉంటుందన్నారు. నల్లగొండలో ఉన్న డ్వాబ్ సంస్థ భవనాన్ని ఎన్ఆర్ఐలు లేదంటే ఏదైనా సంస్థకు అప్పగించి దాని స్థానంలో హైదరాబాద్‌లో భవనం ఇప్పించాలని కోరారు.

సీతారాముల కల్యాణానికి తలంబ్రాల తయారీ

చిట్యాల, మార్చి 23(ఆంధ్రజ్యోతి): భద్రాచలం సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఉపయోగించే తలంబ్రాల తయారీ కార్యక్రమాన్ని ఆదివారం చిట్యాలలోని శివాలయంలో నిర్వహించారు. ధాన్యాన్ని గిల్లి తలంబ్రాల బియ్యం తయారు చేశారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. తలంబ్రాల తయారీ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు బెలిదె నర్మద, జిల్లా మాజీ అధ్యక్షురాలు పందిరి గీత, వనమా హైమాఅరుంధతి, బుద్ద విమల, పందిరి అరుణ, వేలుపల్లి నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

కవితలు సమాజాన్ని చైతన్యపరచాలి


సమావేశంలో మాట్లాడుతున్న సాహితీవేత్తలు కొండల్‌రావు, ఫణికుమార్

నల్లగొండ కల్చరల్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): కవితలు సమాజాన్ని చైతన్యపరిచే విధంగా ఉండాలని పలువురు సాహితీవేత్తలు మాట్లాడుతూ కొండల్‌రావు, ఫణికుమార్ తెలిపారు. సాహితీవేత్తల, ఉనికి సామాజిక సాంస్కృతిక వేదిక నల్లగొండ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రముఖ కవి చకిలం కొండల నాగేశ్వర్‌రావు రచించిన నిశబ్ద శబ్ద ఘోష్, డాక్టర్ ఫణి కుమార్ రచించిన మనిషే చెట్టైతే కవితా సంపుటాలను ఆవిష్కరించారు. తెలుగు యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి డాక్టర్ ఎన్వీ సత్యనారాయణ, జాతీయ ఉత్తమ విమర్శ అవార్డు గ్రహీత ఎం.పురుషోత్తమాచార్య, సాహితీ అకాడమీ పూర్వ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త సుంకిరెడ్డి నారాయణరెడ్డి, ప్రముఖ సాహితీవేత్తలు కలిమి డాక్టర్ ఎస్.రఘు, కవయిత్రి బండారు సుజాతశేఖర్, మేరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ బెల్లి యాదయ్య, డాక్టర్ కృష్ణకౌండిన్య, పగడాల నాగేందర్, గణేష్, కృష్ణారెడ్డి, మునాస వెంకట్, అంబటి వెంకన్న, సాయిబాబా, గఫార్, నిర్వాహకులు అంజయ్య, సత్తయ్య, శంకర్ పాల్గొన్నారు.

అసమర్థపాలన వల్లే ఎండిపోయిన పంటలు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అసమర్థ పాలనతోనే రైతుల పంట పొలాలు ఎండిపోయాయని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి ఇంత వరకు అమలు చేయలేదని విమర్శించారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పిందని అన్నారు. నకిరేకల్‌లోని ఎస్సీ గురుకుల పాఠశాలలో 10వ తరగతి తెలుగు-1 ప్రశ్నపత్రాన్ని ఫొటో తీసి వాట్సప్‌కు పెట్టిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని లింగయ్య డిమాండ్ చేశారు. ప్రశ్నపత్రం లీక్ విషయంలో అధికార పార్టీకి చెందిన వారే ఫొటోతీసి లీక్ చేశారని, వారిని అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ప్రగడపు నవీన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

భవన కార్మిక సంఘం మహాసభ నేడు

మునుగోడు, మార్చి 23(ఆంధ్రజ్యోతి): మునుగోడు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభను ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దుబ్బ వెంకన్న, బెల్లం శివయ్య తెలిపారు. ఈ సభకు ఆ సంఘం కార్యనిర్వహణ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా దేవేందర్‌రెడ్డితో పాటు పలువురు నేతలు హాజరుకానున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు.

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442

యాదాద్రి : 1800 425 7106

సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.130	200	220
సూర్యాపేట	రూ.105	170	200
నల్లగొండ	రూ.110	180	210

ఉష్ణోగ్రత గరిష్ఠం 35.5 । కనిష్ఠం 20.0



పిల్లలు బాగుండాలి!

మనంపడే కష్టం పిల్లలకు రావద్దు.. అని తల్లిదండ్రులు భావిస్తుంటారు. వారి భవిష్యత్తు కోసమే తపిస్తుంటారు. అందుకోసం ఖర్చుకు వెనకాడని కుటుంబాలు ఉమ్మడి జిల్లాలో పెరిగాయి. కుటుంబ ఖర్చులు, ఆస్తులను కూడబెట్టుకోవడం కంటే పిల్లల అవసరాలు, వారి చదువు కోసమే అధికంగా ఖర్చుచేస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రైతులు, ఉద్యోగులు, కార్మికుల కుటుంబాల తలసరి ఖర్చుపై 'ఆంధ్రజ్యోతి' నిర్వహించిన సర్వేలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి.
- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

- వారిపైనే రైతులు, కార్మికుల అధిక ఖర్చు
- ఆ తరువాతే కుటుంబ అవసరాలు, ఆస్తుల కల్పనకు ప్రాధాన్యం
- ఆరోగ్యశ్రీ, హెల్త్‌కార్డులపైనే వైద్యసేవలు
- నికర పొదుపు తక్కువే
- 'ఆంధ్రజ్యోతి' సర్వేలో పలు అంశాలు వెల్లడి

వర్గాలు	పిల్లలు, చదువు	వైద్యం	ఖర్చులు, ఆస్తులకు	పొదుపు (శాతంలో)
ప్రభుత్వ ఉద్యోగులు	30	13	39	18
కార్మికులు	47	7	34	12
రైతులు	48	15	28	9

రైతులు, కార్మికుల కుటుంబాలు పిల్లల భవిష్యత్‌పైనే అధికంగా దృష్టి పెడుతున్నాయి. వారు చేసే ఖర్చులో 45 శాతానికి మించి పిల్లల చదువులు, వారి అవసరాల కోసమే వ్యయం చేస్తున్నారు. ఉద్యోగులు మాత్రం కుటుంబ ఖర్చులు, ఆస్తుల కల్పనకు 40శాతం మేర వ్యయం చేస్తున్నారు. కీలకమైన వైద్యంపై మూడు వర్గాల్లోనూ 15శాతానికి లోబడే ఖర్చు ఉంటోంది. ప్రభుత్వం అందించే ఆరోగ్యశ్రీ, హెల్త్‌కార్డులపైనే రైతులు, కార్మికులు ఆధారపడుతున్నారు. ఉద్యోగులు వైద్య అవసరాలను హెల్త్ కార్డులపై నెరవేర్చుకుంటుండటంతో ఖర్చు తగ్గింది. నికరంగా పొదుపు అంశంలో చాలా స్వల్పంగా 14శాతానికి లోబడే అన్నివర్గాలూ ఖర్చు చేస్తున్నాయి. అంటే ఆస్తుల కల్పనకు ముందుగానే అప్పు చేస్తుండడం, వాటిని తీర్చుతుండడంతో నికర పొదుపు తగ్గుతోంది.

కుటుంబ అవసరాలు, ఆస్తుల కల్పనకే ఉద్యోగుల మొగ్గు

ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు కుటుంబ అవసరాలు, ఆస్తుల కల్పనకే అధికంగా ఖర్చు చేస్తున్నాయి. కుటుంబ నిర్వహణ ఖర్చులు, ఆస్తుల కల్పనకు ఉద్యోగులు 39శాతం ఖర్చు చేస్తున్నాయి. పిల్లల చదువు, ఇతర అవసరాలకు 30 శాతం, వైద్యఖర్చులకు 13శాతం ఖర్చు చేస్తున్నాయి. పేర్కొన్నారు. మరో 18శాతం నికర పొదుపునకు (బ్యాంక్ డిపాజిట్లు, ఇన్సూరెన్సు తదితరాలు) ఖర్చు చేస్తున్నాయి.

పిల్లల అవసరాలకే కార్మికుల అధిక ఖర్చు


కార్మిక కుటుంబాలు వారి పిల్లల భవిష్యత్‌కే పెద్దపీట వేస్తున్నాయి. తామెంత కష్టపడ్డా పిల్లలకు ఉజ్వల భవిష్యత్ అందించడమే లక్ష్యంగా వారి కోసమే అధికంగా ఖర్చు చేస్తున్నాయి. వారి సంపాదనలో పిల్లల చదువులు, వారి ఇతర అవసరాలకే 47శాతం వ్యయం అవుతోంది. మరో 34 శాతం కుటుంబ అవసరాలు, ఆస్తుల కల్పనకు వినియోగిస్తున్నారు. నికర పొదుపునకు 12శాతం ఖర్చు చేస్తున్న కార్మికులు వైద్యానికి అతి తక్కువగా 7శాతం మాత్రమే వ్యయం చేస్తున్నారు.

రైతుల ఆశలూ పిల్లలపైనే

రైతు కుటుంబాలు సైతం వారి పిల్లల భవిష్యత్ తర్వాతే ఏదైనా అనే రీతిలో ఖర్చు పెడుతున్నాయి. స్థోమత లేకున్నా పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చదవిస్తున్నారు. వారి తరువాతితరం ఉన్నతస్థాయికి ఎదగడమే లక్ష్యంగా ఖర్చు పెడుతున్నాయి.ప్రధానంగా రైతుకుటుంబాలు వారి సంపాదనలో 48 శాతం పిల్లల చదువులు,వారి అవసరాలకోసమే ఖర్చుచేస్తున్నాయి. మరో 28శాతం కుటుంబ అవసరాలు, ఆస్తుల కల్పనకు ఖర్చు చేస్తుండగా, మరో 15శాతం వైద్యానికి ఖర్చు పెడుతున్నాయి. నికర పొదుపునకు కేవలం 9శాతానికే పరిమితమైంది. అందులో ప్రధానంగా ఇన్సూరెన్సులకే ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు.

సర్వే జరిగిందిలా..

'ఆంధ్రజ్యోతి' బృందం ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో సర్వే నిర్వహించింది. మొత్తం ఉమ్మడి జిల్లాలో 300 రైతుల కుటుంబాలు, 300 కార్మికుల కుటుంబాలు, 300 ఉద్యోగ కుటుంబాల నుంచి వివరాలు సేకరించింది. ఏటా వారి సంపాదనలో దేనికెంత ఖర్చు చేస్తారని, అడిగి నమోదు చేసింది. వాటిని అం శాల వారీ గా క్రోడీకరించింది.





నేడు 'ఆంధ్రజ్యోతి'

కార్ అండ్ బైక్ రేస్ డ్రా

యూనిట్ స్థాయి విజేతల ఎంపిక

'ఆంధ్రజ్యోతి' దినపత్రిక 22వ వార్షికోత్సవ సందర్భంగా పాఠకుల కోసం చేపట్టిన కార్ అండ్ బైక్ రేస్‌లో భాగంగా యూనిట్ స్థాయి విజేతల ఎంపిక కార్యక్రమం సోమవారం నల్లగొండ 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో జరగనుంది. నల్లగొండలోని నార్కట్‌పల్లి-అద్దంకి బైపాస్ రోడ్డులో ఉన్న 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో ఉదయం ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉమ్మడి జిల్లా నుంచి పాఠకులు పంపిన కూపన్ల నుంచి విజేతలను డ్రా ద్వారా ఎంపికచేసి పేర్లు ప్రకటిస్తామని బ్రాంచ్ మేనేజర్ డి.చంద్రశేఖర్‌రావు తెలిపారు. యూనిట్ స్థాయి మొదటి బహుమతిగా బైక్, రెండో బహుమతిగా 185లీటర్ల ఫ్రిజ్, మూడో బహుమతిగా 32 అంగుళాల టీవీని అందజేస్తామన్నారు. వీటితో పాటు మరో 100మందికి కన్సోలేషన్ బహుమతులు రూ.2వేల విలువైన గృహోపకరణాలు అందజేస్తామన్నారు. ఆసక్తి కలిగిన 'ఆంధ్రజ్యోతి' పాఠకులంతా ఈ కార్యక్రమానికి ఆహ్వానితులేనని బ్రాంచ్ మేనేజర్ తెలిపారు.
-(ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

మళ్లీ బర్డ్‌ఫ్లూ భయం

చౌటుప్పల్ మండలంలో కేసుల నమోదుతో అలజడి

•7లో..



జాన్‌పహాడ్ దర్గాలో ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు

సన్న బియ్యం పంపిణీ విప్లవాత్మక మార్పు

- హుజూర్‌నగర్‌లో ఈ నెల 30న సీఎం సభ
- లబ్ధిదారులకు ఉగాది నుంచి సన్నయ్యం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్, కోదాడ, పాలకవీడు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ దేశంలోనే విప్లవాత్మక మార్పు అని పౌరసరఫరాల, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో ఈ నెల 30న ఉగాది సందర్భంగా సాయంత్రం 5గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ నిర్వహించనున్నట్టు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని జాన్‌పహాడ్ దర్గాలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ రఘు వీర్‌రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి ఆదివారం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో ఫణిగిరి గట్టుకు వెళ్లే దారిలో సీఎం సభా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, ఎస్పీ నర్సింహ, ఇరిగేషన్ సీఈ రమేష్‌బాబు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉగాది సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం అందించనున్నట్టు తెలిపారు. దొడ్డు బియ్యం పేదలు తినలేకపోతున్నారని, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రివర్గ సహచరులం కలిసి సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఈ పథకాన్ని ఉగాది నాడు హుజూర్‌నగర్‌లో ప్రారంభించనున్నట్టు తెలిపారు. సీఎం సభను విజయవంతం చేయాలన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం కూడా సన్న బియ్యం అందించడం లేదన్నారు. ప్రతీ ఒక్క లబ్ధిదారుడికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో తన్నీరు మల్లికార్జున్ రావు, యరగాని నాగన్న, దొంతగాని శ్రీనివాస్, గల్లా వెంకటేశ్వర్లు, సంపత్‌రెడ్డి, ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, చక్కెర వీరారెడ్డి, కుందూరు శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ గూడెపు శ్రీనివాసు పాల్గొన్నారు.

జాన్‌పహాడ్ దర్గాను దర్శించుకున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

పాలకవీడు మండలంలోని జాన్‌పహాడ్ దర్గాను నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. దట్టీ కట్టుకొని గంధం ఎత్తుకొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సర్వమత సమ్మేళనంగా, కులమతాలకు అతీతంగా మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే జాన్‌పహాడ్ సైదులు దర్గాను దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. జాన్‌పహాడ్ దర్గా అభివృద్ధికి సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నలమాద పద్మావతి, బీఎల్ఆర్, వేముల వీరేశం, జయవీర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, మందుల సామేలు, బాలునాయక్, ఎమ్మెల్సీలు శంకర్‌నాయక్, నెల్లికంటి సత్యం..

మిగతా 6వ పేజీలో...

సెక్యులరిజాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు

రాష్ట్రంలో సెక్యులరిజాన్ని దెబ్బతీస్తే సహించేది లేదని నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి హుజూర్‌నగర్‌లోని ఉస్మానియా మసీద్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో, కోదాడ పట్టణంలో జబ్బార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. లౌకికత్వానికి కాంగ్రెస్ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాహుల్‌గాంధీ నుంచి తనవరకు మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా కొన్ని పార్టీలు మతం పేరుతో రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు. మత రాజకీయాలకు కాంగ్రెస్ దూరంగా ఉంటుందన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని కాంగ్రెస్ పార్టీ కాపాడుతోందన్నారు. కొందరు మతంపేరుతో ఓట్లు దండుకుని ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. సమాజంలోని అన్ని వర్గాలు అన్నదమ్ముల్లా కలిసి ఉండాలన్నారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇఫ్తార్ విందును నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందరరావు, తన్నీరు మల్లికార్జున్‌రావు, ఎండీ.అజీజ్‌పాషా, దొంతగాని శ్రీనివాస్, మజీద్, నిజాముద్దీన్, సంపత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సైదా మేస్త్రీ, బిక్షన్, మన్సూర్‌అలీ, యోహాన్, మోయిన్, షఫీ, రఫీ, మౌలానా, జానీపాషా, బాజీ, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, బషీర్, ఆర్డీవో సూర్యానారాయణ, తహసీల్దార్ వాజీద్, నాగార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

రంజాన్ వేళలు

ఇఫ్తార్: 6:33 (సోమవారం సాయంత్రం)

సహర్: 4:54 (మంగళవారం ఉదయం)

'డిండి' డివిజన్ ఈఈగా ఎలమంద

- అనారోగ్యంతో సెలవుపై వెళ్లిన ఈఈ
- గత ఈఈపై అవినీతి ఆరోపణలు రావడంతో విచారణకు కలెక్టర్ ఆదేశం

డిండి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): డిండి ఎత్తిపోతల డివిజన్ 8 ఈఈగా ఎలమందకు డివిజన్ 8 అదనపు బాధ్యతలు అప్పగించారు. డిండి ఎత్తిపోతల డివిజన్ 8 ఈఈ శ్రీధర్‌రావుపై ఎంఆర్‌కేఆర్ కన్‌స్ట్రక్షన్ ప్రతినిధి ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈఈపై విచారణకు ఆదేశించారు. దీంతో ఈఈ శ్రీధర్‌రావు అనారోగ్యంతో సెలవుపై వెళ్లారు. ఆయన స్థానంలో డిండి ఎత్తిపోతల డివిజన్ 10 (మాల్) ఈఈగా పని చేస్తున్న ఎలమందకు డివిజన్8 అదనపు బాధ్యతలు అప్పగించారు. డిండి ఎత్తిపోతలలో భాగంగా నిర్మిస్తున్న ప్రధాన కాల్వలకు కావాల్సిన ఇసుక కాంట్రాక్ట్ ఇప్పిస్తానని ఎంఆర్‌కేఆర్ కన్‌స్ట్రక్షన్ వద్ద శ్రీధర్‌రావు రూ.2లక్షలు తీసుకున్నట్లు కంపెనీ ప్రతినిధి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కలెక్టర్ ఈఈపై విచారణ జరపాలని ఆదేశించారు.

కాల్వలపై చేపట్టాల్సిన బ్రిడ్జిలు, కల్వర్టులు, స్ట్రక్చర్ల కోసం లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుక తీసుకునేందుకు 2024 డిసెంబరులో ఎంఆర్‌కేఆర్ కన్‌స్ట్రక్షన్స్ జిల్లా కలెక్టర్ అనుమతులు కోరింది. డిండి రిజర్వాయర్‌లో నీటితో నిండి ఉండడం వల్ల ఇసుక తోడేందుకు అనుకూలించలేదు. దీంతో మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ, జియాలజీ విభాగం అధికారులు సంయుక్తంగా పరిశీలించి ముదిగొండ వాగు నుంచి ఇసుక తీసుకునేందుకు ప్రతిపాదనలు పంపించారు. కలెక్టర్ 2024 డిసెంబరు 22న ఇసుక తీసుకునేందుకు అనుమతించాలని మైనింగ్ అధికారులను ఆదేశించింది. ఇసుక తోడే కంపెనీ టిప్పర్ల నెంబర్లను నీటి పారుదలశాఖ ఈఈకి ఎంఆర్‌కేఆర్ కంపెనీ అందజేసింది. దీనిని ఈఈ ఆమోదించాల్సి ఉంది. కానీ ఈఈ పలుమార్లు తిప్పుతూ అనుమతులు ఇవ్వలేదని కంపెనీ ప్రతినిధులు ఆరోపించారు. దీనిపై ఈఈ శ్రీధర్‌రావును వివరణ కోరగా తనపై వచ్చిన ఆరోపణలు వాస్తవం లేదని తెలిపారు.

కదిలిస్తే కన్నీటి వరద

- ఎండుతున్న వరి చేలు
- భారీగా నష్టపోతున్న రైతులు



నాగార్జునసాగర్ జలాశయంలో నీటి మట్టం పడిపోవడంతో వారం రోజులుగా వరద కాల్వకు సాగు నీటి సరఫరా నిలిచింది. మరో 15 రోజుల్లో పంట చేతి కొచ్చే సమయంలో నీటి విడుదల లేకపోవడంతో పంటలు ఎండి పోతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. •7లో..

మిర్యాలగూడ(వ్యవసాయం)

విజ్ఞాన కేంద్రం పనులు త్వరగా పూర్తి చేయాలి

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

మిర్యాలగూడ, మార్చి 23(ఆంధ్రజ్యోతి): రెడ్డి సంక్షేమ సంఘం విజ్ఞాన కేంద్రం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ రెడ్డి సంక్షేమ సంఘం భవన్ నిర్మాణ పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి రైతులు, మహిళలకు ఆధునిక వ్యవసాయంపై శిక్షణ తరగతులు నిర్వహించాలని సూచించారు. యువతీ యువకులకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను నిర్వహించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. భవన నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కంచర్ల అనంతరెడ్డి, అధ్యక్షుడు అనుముల మధుసూదన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ జలంధర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీరాంరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలం

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ

చింతపల్లి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): రైతుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్రప్రభుత్వం విఫలమైందని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన రైతు సంఘం మహాసభకు హాజరై మాట్లాడారు. భూమి, భుక్తి కోసం రైతు సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు చేసిన ఘనత రైతు సంఘానికే దక్కిందన్నారు. రైతు సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పల్లా నర్సింహారెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, బట్టు వెంకటేశ్వర్లు, ఎండి.మోహినుద్దీన్, రామచంద్రయ్య, సుదర్శన్‌రెడ్డి, పాల్గొన్నారు.

ముత్యాలమ్మ జాతర ప్రారంభం

చింతపల్లి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుర్మేడ్‌లో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న ముత్యాలమ్మ జాతర ఆదివారం ప్రారంభమైంది.ఈ సందర్భంగా చలువపందిళ్లు, విద్యుత్‌లైట్లు వేసి ఆలయాన్ని అలంకరించారు. నేడు అమ్మవారికి పంచామృతాభిషేకం, నైవేద్యం సమర్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు అన్నదానం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దఅడిశర్లపల్లి, మార్చి23 (ఆంధ్రజ్యోతి):మండలంలోని పుట్టంగండి సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు ఉన్నందున సోమవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ కావ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వదిపట్ల, పడమటితండా, చింతల్‌తండా, పుట్టంగండి, పావురాలగట్టు, నక్కలపేట తండా గ్రామాలకు సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అడవిదేవులపల్లిలో వైద్య శిబిరం



వైద్య శిబిరంలో మాట్లాడుతున్న డాక్టర్ ముువ్వా రామారావు

అడవిదేవులపల్లి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతి ఆసుపత్రి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు వివిధ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా తమ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ, తెల్లరేషన్‌కార్డు కలిగిన ఆపరేషన్లు చేస్తున్నట్లు ఈ సేవలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మువ్వా రామారావు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు మువ్వా శ్రీహర్ష, ఆదిల్‌బాషా, ఎం. వెంకటేష్, జగదీష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

వాస్తురత్నకు ఉగాది పురస్కారం

మిర్యాలగూడ టౌన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ పట్టణానికి చెందిన వాస్తు సిద్ధాంతి మామిడి సత్యనారాయణ ఉగాది పురస్కారం అందుకున్నారు. ఆధ్యాత్మిక, వాస్తు రంగాల్లో సేవలం దిస్తూ ప్రకృతి వనరులను కాపాడేవిధంగా సైంటిఫిక్ వాస్తును ప్రోత్సహిస్తున్న సత్యనారాయణను విశ్వజ్యోతి విజ్ఞాన సంస్థ ఉగాది పురస్కారానికి ఎంపిక చేసింది. ఏపీ రాష్ట్రంలోని విజయవాడలో ఆదివారం నిర్వహించిన వైదిక జ్యోతిష్య సమ్మేళనంలో ఉగాది పురస్కారంతో పాటు సత్కారం పొందారు. సత్యనారాయణకు పట్టణ ప్రముఖులు అభినందించగా, వేద పండితులు ఆశీర్వదించారు.



సత్యనారాయణకు పురస్కారం అందజేస్తున్న నిర్వాహకులు

స్నేహితుడి కుటుంబానికి చేయూత



కీచ్యానాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

తిరుమలగిరి(సాగర్), మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నాయకునితండాకు చెం దిన సపావత్ కీచ్యానాయక్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. దీంతో అతడితో పాటునాగార్జునసాగర్ జడ్పీహెచ్‌ఎస్‌లో 1990-91బ్యాచ్ పదోతరగతి స్నేహితులు రూ .40,500 సేకరించారు. డబ్బులు ఆదివారం కీచ్యానాయక్ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మెరావత్ మునినాయక్ మెరావత్ నాగేందర్‌నాయక్, సోమ్లానాయక్, జైలాల్‌నాయక్, రమేష్‌నాయక్, కుటుంబసభ్యులు తదితరులు ఉన్నారు.

జాన్‌పహాడ్ దర్గాలో ప్రార్థనలు



దర్గాలో ప్రార్థనలు చేస్తున్న సంజీవరెడ్డి , తదితరులు

చింతపల్లి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): పాలకవీడు మండలం జాన్‌పహాడ్ దర్గాలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలూ సంజీవరెడ్డి ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాన్‌పహాడ్‌దర్గా మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ హరినాయక్, గుండ్లపల్లి నర సింహరెడ్డి, మాజీ ఉప సర్పంచి ఈరటి మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు ఎరుకుల వెంకటయ్యగౌడ్, కోప్పోల్ ఆశోక్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ వాసికి నావికాదళంలో ఉద్యోగం



అభిషేక్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, తదితరులు

మిర్యాలగూడ టౌన్, మార్చి 22(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు వేంకటేశ్వరస్వామి ఆలయ అర్చకుడు కమల్‌కుమార్ కుమారుడు అభిషేక్ నావికా దళంలో ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అభిషేక్‌ను పలువురు సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, రామయ్య, శంకర్, రంగయ్య, శ్రీను వెంకన్న, లక్ష్మీ, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

గుర్రంపోడు, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) :మండలంలోని చేపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 23 ఏళ్ల తర్వాత కలుసుకున్న వారు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని గత స్మృతులను గుర్తుచేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను పూలమాల, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గిరిజాపతి, అన్వర్‌పాషా, శ్రీపతిరావు, పూర్వవిద్యార్థులు రవి, నర్సింహా, రాము, నవీన్, వెంకటేశ్, కోటేశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల విలవిల

● పని ప్రదేశాల్లో కనీస వసతులు కరువు

(ఆంధ్రజ్యోతి -వేములపల్లి)

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు అందక మండుటెండల్లో విలవిల్లాడుతున్నారు. ఉదయం 9 గంటలకే ఎండ తీవ్రరూపం దాలుస్తుండడంతో ఉక్కపోతతో కూలీల పరిస్థితి దయనీయంగా మారింది. పని ప్రదేశంలో తాగేందుకు నీరు దొరకక, నిలువా నీడ లేక ఇబ్బందులు పడుతున్నారు. ఏదైనా అనుకొని ప్రమాదం జరిగినట్లయితే ప్రాథమిక చికిత్స అందించేందుకు అవసరమైన కిట్లు లేకపోవడంతో గాయాలతోనే ఇంటికి వెళ్లి చికిత్స చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుంది. అయినప్పటికీ ప్రభుత్వం, అధికారులు కూలీలకు అందించాల్సిన కనీససౌకర్యాలను కల్పించకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



మండుటెండల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలు

నిలువా నీడ కరువే..

మండలంలో మొత్తం 12 గ్రామపంచాయతీల పరిధిలో 5,164 జాబ్‌కార్డులు ఉండగా 9,207 మంది కూలీలు ఉన్నారు. వీరికి ప్రభుత్వం నిర్ణీత కొలతల ప్రకారం పనిచేస్తే గరిష్ట వేతనం రూ.3 వేలు అందిస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రతతో జనాలు ఇంటి నుంచి బయటకు వెళ్లేందుకే ఇబ్బందులు పడుతున్నారు. అలాంటిది ఎర్రని ఎండలో ఉపాధి కూలీలు పనులకు వెళ్తున్నప్పటికీ వసతులు కల్పించకపోవడంతో కొందరు కూలీలు పనులకు వెళ్లేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారు. ఎండ తీవ్రతతో సుదూర ప్రాంతాల్లో పని కల్పిస్తున్నప్పటికీ వెళ్లాల్సి వస్తుందని, కనీసం రవాణా వసతి లేకపోవడంతో మధ్యాహ్నం తీవ్ర ఎండలో ఇంటికి వచ్చి సొమ్మసిల్లి పోవాల్సి వస్తుందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పని ప్రదేశంలో అలసటగా ఉన్నట్లయితే కనీసం నీడలో కూర్చొనేందుకు నీడ కరువై ఎండలోనే సేద తీరాల్సిన పరిస్థితి నెలకొంటుందని పలువురు కూలీలు పేర్కొం టున్నారు. పనికి కావాల్సిన పనిముట్లు కొన్నేళ్లుగా అందించకపోవడంతో సొంతంగానే వాటిని సమకూర్చుంటున్నట్లు చెప్పారు.

వేసవి తాపంతో తాగునీటికి ఇబ్బందులు



రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రతకు పని ప్రదేశంలో తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నాం. ఇంటి నుంచి తెచ్చుకున్న నీళ్లు సైతం ఎండతో వేడెక్కి తాగ లేకుండా పోతున్నాం. దీంతో వడదెబ్బకు గురై ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పని ప్రదేశంలో కూలీలకు అందాల్సిన కనీస సౌకర్యాలైన నీడ, నీళ్లు లేక పోవడంతో పనికి వెళ్లాలంటే భయమేస్తుంది. అధికారులు స్పందించి కూలీ లకు కనీస వసతులు కల్పించాలి.

-పోలెబోయిన సాలమ్మ,సల్కునూరు

పనిముట్లను అందించాలి



ఉపాధి కూలీలకు ప్రభుత్వమే అవసరమైన పార, గడ్డపార, గొడ్డలి వంటి పనిముట్లను అందించాలి. పనిముట్లు సరిగా లేకపోవడంతో పనిచేసే చోట నిర్ణీత పని చేయకపోవడంతో కూలీ గిట్టుబాటు కావడం లేదు. పార, గడ్డపార మేమే తెచ్చుకుంటున్నాం. అవి సరిగా లేక మొనబెట్టాలంటే రూ.100 నుంచి రూ.150 వరకు ఖర్చు చేయాల్సి వస్తుంది. వేసవి అలవెన్స్ సైతం అందకపోవడంతో కూలీ గిట్టుబాటు కావడం లేదు.

- వల్లపుదాసు సత్యం, సల్కునూరు,కూలీ

వసతులు కల్పించేందుకు కృషి చేస్తాం

ఎండతీవ్రత దృష్ట్యా పని ప్రదేశంలో కూలీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వపరంగా కృషి చేస్తాం. కూలీలకు తాగునీటి వేతనంలోనే రూ.5 చొప్పున అందిస్తున్నాం ప్రభుత్వం నుంచి కొద్దికాలంగా అవసరమైన పనిముట్లు రాకపోవడంతో అందించలేకపోయాం. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పనిముట్లతోపాటు అవసరమైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తాం.

- మీరాజొద్దీన్ (ఏపీవో, వేములపల్లి)

ఆస్తిపన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి



మిర్యాలగూడ టౌన్ : ఆస్తి పన్ను స్వీకరించి రశీదు అందజేస్తున్న మునిసిపల్ కమిషనర్ యూసుఫ్



దేవరకొండలో ఇంటి పన్నులను వసూళ్లు చేస్తున్న మున్సిపల్ కమిషనర్ సుదర్శన్, అధికారులు

మిర్యాలగూడ, మార్చి 23(ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రజలు ఆస్తిపన్ను చెల్లించి పట్టణా భివృద్ధికి సహకరించాలని సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్ ఆదివారం సోషల్ మీడియా వేదికగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీకి ఆస్తిపన్ను కీలకమైన ఆదాయ వనరు అని పేర్కొన్నారు. రోడ్ల నిర్వహణ, వ్యర్థాల తొలగింపు, నీటిసరఫరా, ప్రజా భద్రత వంటి ముఖ్యమైన సేవలకు ప్రాపర్టీ ట్యాక్స్ నిధులు సమకూరుస్తుందని అన్నారు. ట్యాక్స్‌ల చెల్లింపులో జాప్యం వల్ల నగర అభివృద్ధిపై ప్రభావం చూపుతుందని అన్నారు. ఇప్పటివరకు ఆస్తిపన్ను చెల్లించని వారు వెంటనే చెల్లించి సహకారం అందించాలని కోరారు. చెల్లింపులు ఆలస్యమైతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరిమానాలు, చట్టపరమైన చర్యలు, ఆస్తి జప్తు చేసే అవకాశాలున్నాయని అన్నారు. ప్రాపర్టీ ట్యాక్స్‌ను వార్డు అధికారి పీవోఎస్ మిషన్ ద్వారా చెల్లించడం గానీ, అధికారిక వెబ్‌సైట్ ను లాగిన్ అయి మీ ఇంటి నంబరు ద్వారా లేదా మీసేవా కేంద్రాల్లో చెల్లించాలని నారాయణ అమిత్ సూచించారు.

ఆస్తిపన్ను చెల్లించకుంటే చర్యలు : కమిషనర్

మిర్యాలగూడ టౌన్ : ఆస్తిపన్ను చెల్లించకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని మునిసిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. ఆదివారం కార్యాలయంలో మాట్లాడుతూ మునిసిపాలిటీలో 15వ ఆర్థిక సంఘ నిధులు జమ కావాలంటే నిరేశించిన పన్ను వసూలు చేయాల్సిందేనన్నారు. నోటీసలిచ్చినా స్పందించని వ్యాపార సముదాయాలకు తాళాలు వేస్తున్నామని, ఇళ్లకు నీటి, విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు పన్ను చెల్లించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు కల్యాణి, వెంకటరమణ, వెంకన్న, బాబా తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం వసూలు చేయడమే లక్ష్యం

దేవరకొండ : దేవరకొండ మున్సిపాలిటీలో ఇంటి పన్నులు, నల్లా బిల్లులు వంద శాతం వసూలు చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ సుదర్శన్ తెలిపారు. మునిసిపల్, రెవెన్యూశాఖ అధికారి ఆరిఫొద్దీన్, రాకేష్, బిల్ కలెక్టర్‌తో కలిసి ఆదివారం ఆయన పలు వార్డుల్లో బిల్లులు వసూళ్లు చేపట్టారు. పట్టణ ప్రజలు పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.

మ్యాన్ హోల్స్‌పై మూతలు ఏర్పాటు



మ్యాన్ హోల్‌పై ఏర్పాటు చేసిన మూత

నాగార్జునసాగర్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్‌లో డ్రైనేజీ వ్యవస్థను గురించి, మ్యాన్‌హోల్స్‌పై మూతలు లేకుండా ఉన్న తీరుపై ఈ నెల 20న ఆంధ్రజ్యోతి' దినపత్రికలో సాగర్‌లో 'అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ' అనే శీర్షికతో కథనం ప్రచు రిత మైంది. దీంతో స్పందించిన నందికొండ మునిసిపాలిటీ కమిషనర్ శ్రీను సిబ్బందితో ఆదివారం ఉదయం మ్యాన్ హోల్స్‌ను శుభ్రం చేయించి కొత్త మూతలు ఏర్పాటు చేయించారు. దీంతో స్థానికులు ఆంధ్రజ్యోతికి ,ధన్యవాదాలు తెలిపారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి



మిర్యాలగూడలో సాగర్ రోడ్డు డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ, మార్చి 23(ఆంధ్రజ్యోతి): భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలని వివిధ ప్రజా సంఘాల నేతలు అన్నారు. దేశ స్వాతంత్ర్య సమర యోధులు భగత్‌సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్ 94వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్, ఏఐఎఫ్‌డీఎస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సాగర్‌రోడ్డులో, సీపీఐ కార్యాలయంలో వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, నాయకులు జగన్, సైదానాయక్, వదూద్, పల్లా బిక్షం పాదూరి గోవర్ధని, వీరన్న నాయకులు రవన్న, నాగరాజు, శ్రీను, రవి, మోహన్, రంగా పాల్గొన్నారు.

● పెద్దఅడిశర్లపల్లి : మండలకేంద్రంలో సీపీఐ కారాల్యయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలోసీపీ మండల కార్యదర్శి కావాలి కృష్ణయ్య ధర్మపురం దేవయ్య, సత్యనారాయణచారి, పెంకులు, బుచ్చయ్య పాల్గొన్నారు.

● దేవరకొండ : దేవరకొండలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వేర్వేరుగా భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలమాల ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగె వెంకటేష్, బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు నూనె రామస్వామి, రాజేష్, తరుణ్, గణేష్ పాల్గొన్నారు.

● పెద్దవూర : మండల కేంద్రంలోని శాంతి నికేతన్ గురుకుల పాఠశాలలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ శోభన్‌బాబు, ప్రధానోపాధ్యాయుడు నడ్డి ఆంజనేయు లు, సంతోష్, శ్రీరామ్, అఖిల్, హన్మంతు, అశోక్, సిద్దు, యువరాజ్, చరణ్, మహేష్, బాలాజీ పాల్గొన్నారు.

● వేములపల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ మండల కమిటీల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అంతకు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, మాజీ ఎంపీటీసీ చల్లబొట్ల చైతన్య, డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను, సీఐటీయూ నాయకులు రొండి శ్రీనివాస్, చల్లబొట్ల ప్రణీత్‌రెడ్డి, సైదానాయక్, పుట్ట సంపత్, వడ్డెగాని సైదులు, మల్లికంటి నరేష్, పుట్టల సైదులు, రాజు, వంశీ, పవన్, వెంకటేష్ పాల్గొన్నారు.

● చింతపల్లి: మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. నివాళులర్పించిన వారిలో సీఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మండల కార్యదర్శి ఉడుగుంట్ల రాములు, గణేష్, కృష్ణయ్య, యాదయ్య, శ్రీను పాల్గొన్నారు.



వేములపల్లిలో రక్తదానం చేస్తున్న యువకుడు

మూగ జీవాల వేదన

● రాజవరంలో రెండేళ్లుగా మూతబడ్డ పశువైద్య కేంద్రం



రాజవరం గ్రామంలో మూతపడిన పశువైద్య కేంద్రం

(ఆంధ్రజ్యోతి-తిరుమలగిరి(సాగర్) : మండలంలోని రాజవరం గ్రామంలో రెండేళ్లుగా పశు వైద్య కేంద్రం మూత పడడంతో పాడి రైతులు, పశువుల గొర్రెల కాపరులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటూ పలుమార్లు అధికారులు, నాయకులకువిన్నవించుకున్నప్పటికీ దాటవేసే ధోరణి తప్పా పట్టించుకున్న పాపాన పోలేదని ఈ ప్రాంత రైతులు వాపోతున్నారు.

● డిప్యూటేషన్‌పై వెళ్లిన వెటర్నరి అధికారి

ఈ పశువైద్య కేంద్రంలో జూనియర్ వెటర్నరి అధికారిగా నియమించబడిన వ్యక్తి గత రెండే ళ్లుగా ఇక్కడ విధులు నిర్వర్తించడం లేదు. సదరు అధికారి ఇక్కడ విధులు నిర్వర్తించకుండా తనకున్న పలుకుబడితో మిర్యాలగూడ పట్టణానికి దగ్గరలో ఉన్న పశువైద్య కేంద్రానికి డిప్యూటేషన్‌పై వెళ్లి అక్కడే విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. అయితే డిప్యూటేషన్‌పై వెళ్లిన అధికారి స్థానంలో ఇంకొకరిని నియమించకుండా జిల్లా అధికారులు ఏళ్ల తరబడి తాత్సారం చేస్తున్నారు.

వైద్యం కోసం నానా ఇబ్బందులు

పశు వైద్య కేంద్రం తెరుచుకోకపోవడంతో స్థానిక రైతులు తమ మూగ జీవాలకు చికిత్స అందించేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు పేర్కొంటున్నారు. సకాలంలో టీకాలు అందడం లేదని, సబ్సిడీపై పశువుల దాణా ఇవ్వడంలేదని, టీకాలు, నట్టల నివారణ మందులు, గర్భధారణ కోసం ఇంజెక్షన్లు, మూగజీవాలు ప్రసవానికి ఇబ్బందులకు గురవుతున్నపుడు అవసరమైన చికిత్స, పశువులు యెదకు వచ్చినప్పుడు ఇంజెక్షన్లు, దూడకు నట్టల నివారణ మందులు, తీవ్రంగా జబ్బు పడ్డప్పుడు అవసరమైన చికిత్స అందించలేక నానా యాతనకు గురవుతున్నట్లు రైతులు తెలిపారు. దీంతో స్థానికంగా ఉన్న ప్రైవేట్ వైద్యులను ఆశ్రయిస్తే ఎద సూదులను వేసేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.70 ఇంజెక్షన్లు ఉంటే ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.600 తీసుకుంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రసవానికి ఇబ్బందులు పడుతున్నప్పుడు రూ.3వేల నుంచి రూ.5వేలు పెట్టి చికిత్స చేయిస్తున్నట్లు, ఇంజెక్షన్ వేయడాని కి కూడా రూ.200 తీసుకుంటున్న పరిస్థితి ఉందని వారు వాపోయారు. అధికారులు తక్షణమే తమ ఇబ్బందులను గుర్తించి మూతపడిన పశువైద్య కేంద్రాన్ని తెరిపించి తమ ఇబ్బందులను తీర్చాలని సంబంధిత గ్రామాల పాడి రైతులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



పాడిపై ఆధారపడి నేను బతుకుతున్నాను. మా ఊర్లో పశువుల ఆసుపత్రి మూతపడడంతో చాలా ఇబ్బందులు పడుతు న్నాం. పశువులకు చికిత్స అందించేందుకు ప్రైవేట్ వైద్యుల వద్దకు వెళ్లాల్సి వస్తుంది. వేలాది రూపాయలు వెచ్చించి చికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. అధికారులు ఆసుపత్రిని తెరిచేలా చర్యలు తీసుకోవాలి.

-వారాల రామకృష్ణయ్య (రాజవరం)

అధికారుల దృష్టికి తీసుకెళ్తాం

.రాజవరంలో పశువైద్య కేంద్రం నిర్వహణలో లేకపోవడం వాస్తవమే. ఇక్కడ పనిచేయాల్సిన జూనియర్ వెటర్నరి అధికారి డిప్యూటేషన్‌పై ప్రస్తుతం వేరే ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్నాడు. ఇక్కడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించేందుకు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా.